



# పెన్ పవర్

తెలుగు దిన పత్రిక

ప్రశ్నించడం మన హక్కు







సంపుటి : 1 సంచిక : 343 పేజీలు :8 సంపాదకులు : జి.ఎ.రావు ( ఆనంద్ గంట్యాడ) ప్రచురణ : ఒంగోలు గురువారం 13 ఆగస్టు 2026 వెల : 1/-రూ ॥

VOLUME :1 ISSUE :343 PAGES :8 EDITOR : G. A. RAO ( ANAND GANTYADA ) PUBLISHED : ONGOLE THU 13 AUGUST 2026 PRICE : 1/- RS

Simultaneously Published form Ongole,Visakhapatnam,Kakinada,Bapatla,Narasarao Peta, YSR Kadapa,Circulated by :Srikakulam,manyam,Vizianagaram,East Godavari,West Godavari,Eluru,Guntur,SPSR Nellore,Tirupati,Chittor,Kurnool,Anantapur


## శాసనమండలిలో ప్రభుత్వాన్ని నిలదీస్తాం



- అసెంబ్లీ సమావేశాల్లో ప్రభుత్వాన్ని నిలదీయాలని ప్రజాప్రతినిధులకు జగన్ పిలుపు
- డీఎస్సీ అవకతవకలపై ప్రభుత్వం స్పందించడం లేదన్న బొత్స
- 40 శాతం ఓట్లు వచ్చిన పార్టీకి ప్రతిపక్ష హోదా ఎందుకు ఇవ్వరని ప్రశ్న

పెన్ పవర్ డెస్క్:రాబోయే అసెంబ్లీ సమావేశాల్లో ప్రజా సమస్యలపై గళమెత్తి, కూటమి ప్రభుత్వాన్ని గట్టిగా నిలదీయాలని వైసీపీ అధినేత జగన్ పార్టీ ప్రజాప్రతినిధులకు పిలుపునిచ్చారు. పార్టీ కేంద్ర కార్యాలయంలో నిర్వహించిన శాసనసభా పక్ష సమావేశంలో సభ్యులకు ఆయన దిశానిర్దేశం చేశారు. అనంతరం సమావేశంలో చర్చించిన కీలక అంశాలను శాసనమండలి ప్రతిపక్ష నేత బొత్స సత్యనారాయణ మీడియాకు వెల్లడించారు. డీఎస్సీ నియామకాల

- మిగతా 2లో

## జగన్‌కు ధైర్యముంటే అసెంబ్లీకి రావాలి.. ఆధారాలతో చర్చకు మేం సిద్ధం



- మెగా డీఎస్సీపై వైసీపీ ఆరోపణలను తిప్పికొట్టిన అనిత
- రోడ్డు మీద నిలబడి ఆరోపణలు చేయడం కాదంటూ జగన్ కు కౌంటర్
- సభకు వచ్చి ఆధారాలు చూపాలని సవాల్

పెన్ పవర్ డెస్క్:వైసీపీ అధినేత జగన్ కు ధైర్యముంటే అసెంబ్లీకి వచ్చి చర్చలో పాల్గొనాలని, రోడ్ల మీద నిలబడి చేసే ఆరోపణలకు సభలో ఆధారాలు చూపాలని రాష్ట్ర హోంమంత్రి వంగలపూడి అనిత సవాల్ విసిరారు. శాసనసభకు రాకుండా బయట విమర్శలు చేయడం ప్రజాస్వామ్య స్ఫూర్తికి విరుద్ధమని ఆమె అన్నారు. బుధవారం నాడు మంగళగిరిలోని టీడీపీ కేంద్ర కార్యాలయంలో ప్రజా వినతులు స్వీకరించిన అనంతరం

- మిగతా 2లో



## డిసెంబరు నుంచి ఎస్క్రో ఖాతాల్లో ప్రోత్సాహకాలు

### సీఎం చంద్రబాబు ఆదేశాలు

- చంద్రబాబు అధ్యక్షతన ఎస్ఐపీబీ సమావేశం
- పారిశ్రామిక రంగానికి అందిస్తున్న ప్రోత్సాహకాల చెల్లింపు విధానంలో కీలక మార్పు
- ఈ విధానం ద్వారా పారదర్శకతను పెంచడమే లక్ష్యం
- నిధుల వినియోగాన్ని సమర్థవంతంగా పర్యవేక్షించవచ్చన్న సీఎం

పెన్ పవర్ డెస్క్:రాష్ట్రంలో పారిశ్రామిక రంగానికి అందిస్తున్న ప్రోత్సాహకాల చెల్లింపు విధానంలో ముఖ్యమంత్రి చంద్రబాబు కీలకమైన మార్పులకు శ్రీకారం చుట్టారు. ఈ ఏడాది డిసెంబరు నుంచి పరిశ్రమలకు ఇచ్చే అన్ని రకాల ప్రోత్సాహకాలను (ఇన్సెంటివ్స్) నేరుగా ప్రత్యేక ఎస్క్రో ఖాతాల్లో జమ చేసేలా చర్యలు చేపట్టాలని

- మిగతా 2లో

## ప్రతిపక్ష హోదా ఇవ్వకుండా గొంతు నొక్కుతున్నారు..

- ఆగస్టు 17 నుంచి ఏపీ శాసనసభ సమావేశాలు
- పార్టీ ప్రజాప్రతినిధులకు జగన్ దిశానిర్దేశం
- శాసనమండలిలో ప్రభుత్వ వైఫల్యాలను ఎండగట్టాలని ఎమ్మెల్సీలకు సూచన
- ఫీజు రీయింబర్స్‌మెంట్, రైతుల సమస్యలపై గళమెత్తాలని ఆదేశం
- ప్రజా సమస్యలను మీడియా ద్వారా ప్రజల్లోకి తీసుకెళతానన్న జగన్



పెన్ పవర్ డెస్క్: ప్రతిపక్ష హోదా ఇవ్వకుండా తమ గొంతు నొక్కేందుకే చంద్రబాబు నేతృత్వంలోని కూటమి ప్రభుత్వం ప్రయత్నిస్తోందని వైసీపీ అధినేత, మాజీ ముఖ్యమంత్రి జగన్ ఆరోపించారు. శాసనసభను దాదాపు రెండేళ్లుగా బహిష్కరిస్తున్నప్పటికీ, శాసనమండలి వేదికగా ప్రభుత్వ వైఫల్యాలను ఎండగట్టాలని ఆయన పార్టీ ఎమ్మెల్సీలకు దిశానిర్దేశం చేశారు.
ఆగస్టు 17 నుంచి ప్రారంభం కానున్న శాసనసభ వర్షాకాల సమావేశాల నేపథ్యంలో బుధవారం నాడు ఆయన పార్టీ శాసనసభ్యులతో సమావేశమయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ప్రధాన పార్టీ అయిన వైసీపీకి ప్రతిపక్ష నేత హోదా ఇచ్చేందుకు ప్రభుత్వం ఇష్టపడటం లేదని, అందుకే ప్రజా సమస్యలను మీడియా ద్వారానే ప్రజల దృష్టికి తీసుకెళ్లి నాణేనికి మరోవైపు చూపిస్తానని స్పష్టం చేశారు. శాసనమండలిలో వైసీపీకి ఉన్న బలాన్ని ఉపయోగించుకుని ప్రజావాణిని బలంగా వినిపించాలని జగన్ సూచించారు. "గత 74 రోజులుగా డీఎస్సీ కుంభకోణంపై 10 రకాల నిరసనలు చేపట్టాం. పేపర్ లీకేజీ, ఔట్‌సోర్సింగ్ కుంభకోణాలు, స్పోర్ట్స్ కోటాలో అక్రమాలు, ప్రభుత్వ ఉత్తర్వుల మార్పు వంటి అంశాలను ఆధారాలతో సహా బయటపెట్టాం. విద్యాశాఖ మంత్రి నారా లోకేశ్ ప్రమేయంపై సీబీఐ విచారణ జరపాలని డిమాండ్ చేశాం" అని జగన్

- మిగతా 2లో



## చంద్రబాబు ఒక విజనరీ లీడర్

### రాష్ట్రపతి ద్రౌపది ముర్ము

- నిజమైన అభివృద్ధికి చంద్రబాబు చిరునామా అన్న ద్రౌపది ముర్ము
- ఏపీ అభివృద్ధికి చంద్రబాబు చేస్తున్న కృషి అభినందనీయమని ప్రశంస
- రాష్ట్రాన్ని అభివృద్ధి పథంలోకి తీసుకెళుతున్నారన్న రాష్ట్రపతి

పెన్ పవర్ డెస్క్:ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి చంద్రబాబు పాలనా దక్షతపై భారత రాష్ట్రపతి ద్రౌపది ముర్ము ప్రశంసలు కురిపించారు. చంద్రబాబు విజనరీ లీడర్ అని కొనియాడిన ఆమె... రాష్ట్రంలో నిజమైన అభివృద్ధికి ఆయనే అసలైన చిరునామా

- మిగతా 2లో



## రాజ్యసభను కుదిపేసిన "లుంగీవాలా" వివాదం

- తనను లుంగీవాలా అని పిలిచారంటూ బీజేపీ ఎంపీపై సీపీఎం ఎంపీ ఫిర్యాదు
- ఆ వ్యాఖ్యలు తాను చేయలేదని, బ్రిట్టాస్ అబద్ధం చెబుతున్నారని సుస్మితా దేవ్ ఖండన
- ఒకరిపై మరొకరు హక్కుల ఉల్లంఘన నోటీసులు దాఖలు

పెన్ పవర్ డెస్క్:రాజ్యసభలో బుధవారం 'లుంగీవాలా' వివాదం తీవ్ర దుమారం రేపింది. తనను ఉద్దేశించి బీజేపీ ఎంపీ సుస్మితా దేవ్ ఈ పదాన్ని ఉపయోగించారని కేరళకు చెందిన సీపీఎం సభ్యుడు జాన్ బ్రిట్టాస్ ఆరోపించడంతో సభలో గందరగోళం నెలకొంది. ఈ నేపథ్యంలో చైర్మన్ సి.పి. రాధాకృష్ణన్ సభను మధ్యాహ్నానికి వాయిదా వేశారు.సోమవారం నాడు సభలో తాను ఆదాయపు పన్ను సవరణ ఆర్డినెన్స్‌కు వ్యతిరేకంగా తీర్మానాన్ని ప్రవేశపెడుతున్న సమయంలో, పంచె కట్టుకుని ఉన్న తనను చూసి వెనుక సీటులో కూర్చున్న సుస్మితా దేవ్ పదేపదే 'లుంగీవాలా' అని సంబోధించారని బ్రిట్టాస్ సభ దృష్టికి తీసుకొచ్చారు. ఇది దక్షిణాది సంస్కృతిని, మలయాళీలను అవమానించడమేనని ఆయన ఆగ్రహం వ్యక్తం చేశారు. తాను గర్వించదగ్గ భారతీయుడినని,

- మిగతా 2లో

## కంపెనీల్లో మహిళా బాస్‌లు చాలా తక్కువ.. పార్లమెంటులో కేంద్రం వెల్లడి

- దేశంలోని టాప్ 500 లిస్టెడ్ కంపెనీల్లో కేవలం 9 మందే మహిళా సీఈవోలు
- ఇదే కంపెనీల్లో 25 మంది మహిళా మేనేజింగ్ డైరెక్టర్లు
- మహిళా డైరెక్టర్లను నియమించని సంస్థలకు రూ.71 లక్షల జరిమానా
- మొత్తం కంపెనీల్లో మాత్రం 11 లక్షల మందికి పైగా మహిళా డైరెక్టర్లు



పెన్ పవర్ డెస్క్:భారత్‌లోని అగ్రశ్రేణి లిస్టెడ్ కంపెనీల్లో అత్యున్నత కార్యనిర్వాహక పదవుల్లో మహిళల ప్రాతినిధ్యం చాలా తక్కువగా ఉందని కేంద్ర ప్రభుత్వం వెల్లడించింది. టర్నోవర్ ప్రాతిపదికన టాప్ 500 కంపెనీల్లో కేవలం 9 మంది మహిళలు చీఫ్ ఎగ్జిక్యూటివ్ ఆఫీసర్లుగా (సీఈవో), 25 మంది మేనేజింగ్ డైరెక్టర్లుగా (ఎండీ) బాధ్యతలు నిర్వహిస్తున్నట్లు తెలిపింది.

- మిగతా 2లో



## భారత్‌లో డిజిటల్ విప్లవం.. డిజిలాకర్‌కు 72 కోట్లు, ఉమంగ్‌కు 11 కోట్ల యూజర్లు!

- డిజిలాకర్ యూజర్ల సంఖ్య 72.43 కోట్లు దాటిందని కేంద్రం వెల్లడి
- గత మూడేళ్లలో ఉమంగ్ ప్లాట్‌ఫామ్‌పై దాదాపు 798 కోట్ల లావాదేవీలు
- డిజిటల్ ఇండియా కార్యక్రమంలో భాగంగా పౌర సేవలు మరింత సులభతరం
- గ్రామ పంచాయతీ స్థాయిలో 4 లక్షలకు పైగా కామన్ సర్వీస్ సెంటర్లు
- మహిళల ఆధ్వర్యంలో 70,000కు పైగా సీఎస్‌సీల నిర్వహణ

- మిగతా 2లో

## జెన్-జీకి ప్రధాని నరేంద్రమోదీ కీలక సూచన

- జీవితంలో షార్ట్‌కట్‌లు ప్రమాదకరమన్న ప్రధాని నరేంద్ర మోదీ
- సోషల్ మీడియా ఇన్‌ఫ్లుయెన్సర్లు, రీల్స్‌తో జాగ్రత్తగా ఉండాలని సూచన
- గొప్ప వ్యక్తుల జీవిత చరిత్రలు చదవాలంటూ యువతకు హితవు
- మాజీ రాష్ట్రపతి కోవింద్ ఆత్మకథ ఆవిష్కరణ సభలో వ్యాఖ్యలు




పెన్ పవర్ డెస్క్: ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ నేటి తరం యువతకు (జెన్–జీ) పలు కీలక సూచనలు చేశారు. జీవితంలో అడ్డదారుల వెంట పడొద్దని, అవి అంతిమంగా తీవ్ర నష్టాలకే దారితీస్తాయని ఆయన హెచ్చరించారు. అదే సమయంలో, సోషల్ మీడియా ఇన్‌ఫ్లుయెన్సర్లు, రీల్స్ విషయంలో అప్రమత్తంగా ఉండాలని సూచించారు. బుధవారం నాడు ఢిల్లీలో మాజీ రాష్ట్రపతి రామ్‌నాథ్ కోవింద్ ఆత్మకథ 'ట్రయంఫ్ ఆఫ్ ది ఇండియన్ రిపబ్లిక్: మై లైఫ్, మై స్ట్రగుల్స్' ఆవిష్కరణ కార్యక్రమంలో ఆయన ప్రసంగించారు.
రైల్వే స్టేషన్లలో తరచూ కనిపించే ఒక హెచ్చరికను ప్రధాని ఈ సందర్భంగా గుర్తుచేశారు. "షార్ట్‌కట్ విల్ కట్ యు షార్ట్" (అడ్డదారి మీ జీవితాన్ని కుదిస్తుంది) అనే బోర్డు కేవలం రైల్వే ట్రాక్‌లకే కాకుండా, నిజ జీవితానికి కూడా వర్తిస్తుందని ఆయన పేర్కొన్నారు. ఫుట్ ఓవర్ బ్రిడ్జిలు అందుబాటులో ఉన్నప్పటికీ, త్వరగా వెళ్లాలనే

- మిగతా 2లో

## ఎడిటర్ వ్యూ

# రోగి ప్రాణమా... ప్రైవేట్ ఆసుపత్రి బిల్లా?

రూమ్ చార్జీలపై పార్లమెంటరీ కమిటీ సిఫార్సులు ఒక హెచ్చరిక మాత్రమే... అసలు ప్రశ్న 'మెడికల్ మాఫియా'ను ఎవరు కట్టడి చేస్తారు?

ఆసుపత్రి గుమ్మం తొక్కిన క్షణం నుంచి సామాన్యుడి గుండెల్లో ఒకటే భయం... రోగం నయం అవుతుందా? లేక బిల్లు కట్టేలోపే ఆస్తి కరిగిపోతుందా?

దేశంలో పెరుగుతున్న వైద్య ఖర్చులపై పార్లమెంటరీ స్థాయీ సంఘం చేసిన తాజా సిఫార్సులు ఈ భయానికి అద్దం పడుతున్నాయి. మెట్రో నగరాల్లోని ప్రైవేటు ఆసుపత్రుల రూమ్ చార్జీలను సమీపంలోని 3-స్టార్ హోటళ్ల సగటు అద్దెకు మించకుండా పరిమితం చేయాలని కమిటీ సూచించడం చిన్న విషయం కాదు. ప్రభుత్వ ఆసుపత్రుల్లో సగటు చికిత్స వ్యయం రూ.6,631గా ఉంటే, ప్రైవేటు ఆసుపత్రుల్లో అదే రూ.50,508కు చేరుతున్నదన్న గణాంకం వైద్య రంగంలో పెరిగిన వ్యాపారీకరణకు స్పష్టమైన సంకేతం.

**అయితే... రూమ్ చార్జీలను పరిమితం చేస్తేనే సమస్య పరిష్కారమవుతుందా?**

ఖచ్చితంగా కాదు.

రోగి ఆసుపత్రిలోకి అడుగుపెట్టిన దగ్గర నుంచి బిల్లు ఎలా పెరుగుతోంది?

అత్యవసర పరిస్థితుల్లో ఆసుపత్రికి తీసుకెళ్లిన రోగి కుటుంబానికి ముందుగా అడిగే ప్రశ్న చాలాసార్లు "ఎంత ఖర్చవుతుంది?" అన్నదే. పరిస్థితి తీవ్రంగా ఉందని చెబుతూ వెంటనే అడ్మిషన్. ఆ తర్వాత వరుసగా రక్త పరీక్షలు, స్కాన్లు, ఇతర డయాగ్నస్టిక్ పరీక్షలు. ప్రతి పరీక్షకు ప్రత్యేక బిల్లు. ఒక వైద్యుడి అభిప్రాయం తర్వాత మరో స్పెషలిస్టు. అవసరమని చెబుతూ మరిన్ని పరీక్షలు. చివరకు డిశ్చార్జ్ సమయానికి కుటుంబం ఊహించని స్థాయిలో బిల్లు చేతిలో పెట్టడం...

ఇదంతా ప్రతి ఆసుపత్రిలో జరుగుతోందని చెప్పలేం. వేలాది వైద్యులు, ఆసుపత్రులు నిబద్ధతతో సేవలందిస్తున్నాయి. కానీ కొన్ని కార్పొరేట్ ఆసుపత్రుల్లో వైద్యం సేవ నుంచి వ్యాపార మోడల్‌గా మారుతున్నదన్న ప్రజల ఆందోళనను మాత్రం విస్మరించలేం.

'ప్యాకేజీ' పేరుతో పేదవాడి జేబుకు గండివైద్యరంగంలో పారదర్శకత అత్యంత అవసరం. ఒక ఆపరేషన్‌కు ఎంత? డాక్టర్ ఫీజు ఎంత? ఆసుపత్రి సేవా రుసుము ఎంత? మందుల ఖర్చు ఎంత? పరీక్షల ఖర్చు ఎంత? గది అద్దె ఎంత? నర్సింగ్ ఛార్జీలు ఎంత?

ఇవన్నీ ముందుగానే స్పష్టంగా చెప్పే వ్యవస్థ ఉండాలి.

రోగి ఆసుపత్రిలో ఉన్నప్పుడు అతని బలహీనతను ఆసుపత్రి బిల్లింగ్ వ్యవస్థకు బలంగా మార్చకూడదు. అత్యవసర వైద్యం కోసం వచ్చిన కుటుంబం బేరసారాలు చేసే పరిస్థితిలో ఉండదు. ఆ సమయంలో ఆసుపత్రి చెప్పిందే నిజమని నమ్మాల్సి వస్తుంది. ఈ పరిస్థితినే దుర్వినియోగం చేసే వ్యవస్థ ఎక్కడైనా ఉంటే దానిని నియంత్రించడం ప్రభుత్వ బాధ్యత.

**మెడికల్ మాఫియా అంటే కేవలం ఆసుపత్రి కాదు... ఒక వ్యవస్థ**

ప్రైవేటు వైద్య రంగంపై విమర్శలు వచ్చిన ప్రతిసారీ మొత్తం వైద్య వృత్తినే నిందించడం సరికాదు. అసలు సమస్య ఎక్కడుందో గుర్తించాలి. అనవసర పరీక్షలు, అవసరానికి మించిన చికిత్సలు, అధిక ధరల మందులు, రోగికి తెలియని అదనపు ఛార్జీలు, స్పష్టత లేని ప్యాకేజీలు, ముందస్తు అంచనా లేకుండా పెరుగుతున్న బిల్లులు-ఇలాంటి అంశాలపై కఠినమైన నియంత్రణ అవసరం. వైద్యం వ్యాపారం కావచ్చు... కానీ రోగి నిస్సహాయత మాత్రం వ్యాపార వస్తువు కాకూడదు.

**హోటల్‌తో ఆసుపత్రిని పోల్చడం సరైనదా?**

ఆసుపత్రి యాజమాన్యాలు చెబుతున్న అభ్యంతరంలో కూడా కొంత వాస్తవం ఉంది. హోటల్ గది, ఆసుపత్రి గది ఒకటి కాదు. ఆసుపత్రిలో నర్సింగ్, వైద్య పర్యవేక్షణ, అత్యవసర సదుపాయాలు, పరిశుభ్రత, వైద్య పరికరాలు వంటి అదనపు సేవలు ఉంటాయి. కానీ అదే సమయంలో ఈ వాదన పేరుతో అనియంత్రిత రూమ్ చార్జీలకు తలుపులు తెరిచి ఉంచడం కూడా సమర్థనీయం కాదు. కాబట్టి పరిష్కారం హోటల్ అద్దెను యథాతథంగా అమలు చేయడం మాత్రమే కాకుండా, ఆసుపత్రుల రూమ్ కేటగిరీలకు శాస్త్రీయమైన ధరల ప్రమాణాలు రూపొందించడం కావాలి.

**ఇంకా ముఖ్యమైనది-పరీక్షల ధరల నియంత్రణ**

పార్లమెంటరీ కమిటీ సూచించిన మరో అంశం అత్యంత కీలకం. చికిత్సతో పాటు వ్యాధి నిర్ధారణ పరీక్షల ధరలను కూడా నియంత్రించేందుకు చట్టబద్ధమైన వ్యవస్థ అవసరం.

ఒకే నగరంలో, ఒకే రకమైన పరీక్షకు వేర్వేరు ఆసుపత్రుల్లో భారీగా ధరల తేడా ఉంటే సామాన్యుడు ఎవరిని నమ్మాలి?ప్రతి ముఖ్యమైన పరీక్షకు రాష్ట్రాల వారీగా లేదా ప్రాంతాల వారీగా గరిష్ఠ ధరల పరిమితి ఉండాలి.ఆ ధరలు ఆసుపత్రులలో, వెబ్‌సైట్లలో, బిల్లింగ్ కౌంటర్లలో స్పష్టంగా కనిపించేలా చేయాలి.

**'ఎంత ఖర్చవుతుంది?' అని అడిగే హక్కు ప్రతి రోగిదే**

చికిత్స ప్రారంభించే ముందు సాధ్యమైనంతవరకు అంచనా వ్యయాన్ని రోగి కుటుంబానికి తెలియజేయాలి. చికిత్స మధ్యలో అనూహ్య మార్పులు వచ్చినప్పుడు వాటి కారణాన్ని, అదనపు ఖర్చును వివరించాలి.

రోగి కుటుంబానికి వివరమైన, అర్థమయ్యే బిల్లు ఇవ్వడం తప్పనిసరి కావాలి.

అదే సమయంలో అత్యవసర పరిస్థితుల్లో ముందుగా డబ్బు కట్టలేదనే కారణంతో ప్రాణరక్షక చికిత్సను నిరాకరించే పరిస్థితులు రాకుండా కూడా బలమైన నిబంధనలు అవసరం.

**ఆరోగ్యం హక్కా? లేక కొనగలిగిన వస్తువా?**

**ఈ ప్రశ్న ఇప్పుడు దేశం ముందుంది.**

డబ్బున్నవాడికి అత్యుత్తమ వైద్యం... డబ్బులేని వాడికి అప్పు చేసి వైద్యం... అప్పు కూడా దొరకని వాడికి విధి నిర్ణయం-ఇలాంటి పరిస్థితి ఒక సంక్షేమ రాజ్యానికి గర్వకారణం కాదు.ప్రభుత్వ ఆసుపత్రులను బలోపేతం చేయడం, వైద్య సిబ్బందిని పెంచడం, అత్యాధునిక పరికరాలు అందించడం, మందులు అందుబాటులో ఉంచడం వంటి చర్యలతో పాటు ప్రైవేటు వైద్య రంగంలో పారదర్శకత, ధరల నియంత్రణ, రోగి హక్కుల పరిరక్షణ కూడా సమాంతరంగా జరగాలి. పార్లమెంటరీ కమిటీ సిఫార్సులు ఒక మంచి ప్రారంభం. కానీ అవి కాగితాలకే పరిమితమైతే ప్రయోజనం లేదు.ఆసుపత్రి బిల్లు చూసి రోగి కుటుంబం మరోసారి అనారోగ్యానికి గురికాకుండా ఉండే రోజే నిజమైన వైద్య సంస్కరణలకు నాంది.

**ప్రాణాలను కాపాడాల్సిన వైద్య వ్యవస్థ...**

ప్రాణం మీద పడే ఆర్థిక భారానికి కారణం కాకూడదు.ప్రైవేటు ఆసుపత్రులపై ఆరోపణలు చేయడం సులభం.వ్యవస్థను ప్రక్షాళన చేయడం కష్టం.అందుకే ఇప్పుడు ప్రభుత్వానికి కావాల్సింది కేవలం సిఫార్సుల అమలు కాదు-వైద్యం పేరుతో జరిగే దోపిడీకి అడ్డుకట్ట వేసే సమగ్ర చట్టబద్ధ వ్యవస్థ.

రోగి ముందుగా... లాభం తర్వాత.

వైద్యం సేవగా నిలవాలి... వ్యాపార దందాగా మారకూడదు.

# ప్రతిపక్ష హోదా ఇవ్వకుండా గొంతు నొక్కుతున్నారు..

- మొదటి పేజి తరువాయి

వివరించారు.ఫీజు రీయింబర్స్‌మెంట్, వసతి దీవెన పథకాలకు సంబంధించి 13 త్రైమాసికాల బకాయిలు పేరుకుపోయాయని, విద్యార్థులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని జగన్ అన్నారు. సుమారు రూ. 9,100 కోట్లు, రూ. 3,300 కోట్ల బకాయిలు ఉండగా, ప్రభుత్వం కేవలం రూ. 2,900 కోట్లు విడుదల చేసిందని విమర్శించారు. ఈ అంశాన్ని మండలిలో లేవనెత్తి చర్చకు పట్టుబట్టాలని ఎమ్మెల్సీలకు సూచించారు.

రైతులకు గిట్టుబాటు ధర లభించడం లేదని, పంటలకు నీరందడం లేదని, ఉచిత పంటల బీమా నిలిపివేయడంతో అన్నదాతలు తీవ్ర సంక్షోభంలో ఉన్నారని జగన్ ఆవేదన వ్యక్తం చేశారు. పీపీపీ ప్రాజెక్టుల పేరుతో ప్రైవేటు సంస్థలకు రాయితీలు కల్పిస్తూ ప్రజలపై భారం మోపుతున్నారని, ప్రభుత్వ సేవల ప్రైవేటీకరణను గట్టిగా ప్రశ్నించాలని పిలుపునిచ్చారు.

దిశ చట్టం రద్దు, ప్రభుత్వ విధానాలను ప్రశ్నించిన బీసీ నేతలు చింతడ రవి, ముస్తఫాలపై అక్రమ కేసులు బనాయించడం వంటి అంశాలను సభలో ప్రస్తావించాలని ఆయన ఆదేశించారు. జూనియర్ డాక్టర్ల సమ్మె, ఉద్యోగులు, మహిళలు, యువతలో ఉన్న అసంతృప్తిని కూడా మండలిలో ఎత్తిచూపాలని, పూర్తి ఆధారాలతో సభకు వెళ్లి ప్రభుత్వ వైఫల్యాలను ఎండగట్టాలని జగన్ పార్టీ శ్రేణులకు దిశానిర్దేశం చేశారు.

# డిసెంబరు నుంచి ఎస్క్రో ఖాతాల్లో ప్రోత్సాహకాలు

- మొదటి పేజి తరువాయి

అధికారులను ఆదేశించారు. ఈ విధానం ద్వారా పారదర్శకతను పెంచడంతో పాటు, నిధుల వినియోగాన్ని మరింత సమర్థవంతంగా పర్యవేక్షించవచ్చని ఆయన అభిప్రాయపడ్డారు. పారిశ్రామిక ప్రగతికి ప్రోత్సాహకాలు తప్పనిసరి అని, అయితే వాటిని ఎంతవరకు ఇవ్వగలమనే అంశంపై స్పష్టమైన ప్రణాళిక ఉండాలని సీఎం సూచించారు.బుధవారం (ఆగస్టు 12) నాడు సచివాలయంలో ముఖ్యమంత్రి చంద్రబాబు అధ్యక్షతన 20వ రాష్ట్రస్థాయి పెట్టుబడుల ప్రోత్సాహక బోర్డు (ఎస్ఐపీబీ) సమావేశం జరిగింది. ఈ భేటీలో పరిశ్రమలు, ఇంధనం, ఐటీ ఎలక్ట్రానిక్స్, ఫుడ్ ప్రాసెసింగ్ రంగాలకు సంబంధించి మొత్తం 25 ప్రాజెక్టులకు బోర్డు ఆమోదం తెలిపింది. ఈ ప్రాజెక్టుల ద్వారా రాష్ట్రానికి రూ.2,08,406 కోట్ల విలువైన పెట్టుబడులు రానుండగా, తద్వారా ప్రత్యక్షంగా 21,627 మందికి ఉద్యోగ అవకాశాలు లభించనున్నాయి.ఇప్పటివరకు జరిగిన 20 ఎస్ఐపీబీ సమావేశాల ద్వారా మొత్తం 363 ప్రతిపాదనలకు ఆమోదం లభించిందని, తద్వారా రూ.13.78 లక్షల కోట్ల పెట్టుబడులు, 10.86 లక్షల ఉద్యోగాలు రాష్ట్రానికి రానున్నాయని అధికారులు వివరించారు.

ఈ సందర్భంగా ముఖ్యమంత్రి మాట్లాడుతూ, కేవలం సంప్రదాయ పరిశ్రమలే కాకుండా భవిష్యత్ అవసరాలకు తగ్గట్టు గ్రీన్ అమ్మోనియా, లిథియం బ్యాటరీలు, రోబోటిక్స్ వంటి అధునాతన రంగాలపై దృష్టి సారించాలని అధికారులకు దిశానిర్దేశం చేశారు. ఈ రంగాల్లో పెట్టుబడులను ఆకర్షించేందుకు అనుసరించాల్సిన విధానాలపై అధ్యయనం చేయాలని సూచించారు. పారిశ్రామిక ప్రాజెక్టుల వల్ల కలిగే ప్రయోజనాలను ప్రజలకు వివరించి, వాటిపై కొందరు పనిగట్టుకుని చేస్తున్న దుష్ప్రచారాన్ని తిప్పికొట్టాలని అన్నారు.

ఉత్తరాంధ్రలో ఏర్పాటు చేస్తున్న డేటా సెంటర్లకు కేవలం 3.5 టీఎంసీల నీరు సరిపోతుందని, పోలవరం ఎడమ కాలువ ద్వారా గ్రావిటీపైనే విశాఖ పరిశ్రమలకు నీటిని అందిస్తామని స్పష్టం చేశారు.రాష్ట్రంలో పారిశ్రామిక ప్రగతిని అడ్డుకునేందుకు కొందరు రాజకీయ నిరుద్యోగులు సోషల్ మీడియా ద్వారా అసత్య ప్రచారాలు చేస్తున్నారని, వాటిని నమ్మవద్దని ప్రజలకు విజ్ఞప్తి చేశారు. గ్రామీణ ప్రాంతాల అభివృద్ధి లక్ష్యంగా కొత్త ప్రాజెక్టులను ఆయా ప్రాంతాల్లో నెలకొల్పేలా చూడాలని అన్నారు. రాష్ట్రంలో ఏర్పాటు అవుతున్న రక్షణ రంగ ప్రాజెక్టులు జాతికే గర్వకారణమని, పుట్టపర్తి సమీపంలో డిఫెన్స్, హిందూపురం వద్ద ఏరోస్పేస్ ప్రాజెక్టులు ఏర్పాటు కావాలని ఆకాంక్షించారు. మూలపేట పోర్టు నిర్మాణాన్ని డిసెంబరు నాటికి పూర్తి చేసి ప్రారంభించాలని ఆదేశించారు. రాయలసీమలో పండే ఉద్యాన ఉత్పత్తులను అంతర్జాతీయ మార్కెట్లకు తరలించేందుకు రోడ్, రైల్, పోర్టు కనెక్టివిటీని బలోపేతం చేయాలన్నారు. సెప్టెంబరు నాటికి 175 నియోజకవర్గాల్లో ఎంఎస్ఎంఈ పార్కులను పూర్తిస్థాయిలో అందుబాటులోకి తీసుకురావాలని, 'వన్ ఫ్యామిలీ-వన్ ఎంట్రప్రెన్యూర్' కార్యక్రమాన్ని పెద్ద ఎత్తున ప్రోత్సహించాలని సీఎం అధికారులను ఆదేశించారు.

# చంద్రబాబు ఒక విజనరీ లీడర్

- మొదటి పేజి తరువాయి

అని స్పష్టం చేశారు. సాంకేతికత, పాలన, మౌలిక సదుపాయాల కల్పనలో ఆయన చేపట్టిన సంస్కరణలు రాష్ట్రాన్ని ప్రగతి పథంలో ముందుకు నడిపిస్తున్నాయని పేర్కొన్నారు.ఆంధ్రప్రదేశ్ సమగ్ర అభివృద్ధికి, ముఖ్యంగా అమరావతి నిర్మాణానికి, ఐటీ, పారిశ్రామిక రంగాల పురోగతికి చంద్రబాబు చేస్తున్న కృషి అభినందనీయమని రాష్ట్రపతి అభిప్రాయపడ్డారు. రాష్ట్ర ప్రజల ఆకాంక్షలకు అనుగుణంగా దూరదృష్టి కలిగిన నాయకత్వంతో ఏపీని అభివృద్ధి పథంలో నడిపిస్తున్నారని కొనియాడారు. రాష్ట్రపతి నుంచి వచ్చిన ఈ ప్రశంసలపై టీడీపీ శ్రేణులు, కూటమి నాయకులు తీవ్ర హర్షం వ్యక్తం చేస్తున్నారు.

రాష్ట్రపతి భవన్‌లో రాష్ట్రపతి ద్రౌపది ముర్మును విజయనగరం టీడీపీ ఎంపీ కలిశెట్టి అప్పలనాయుడు తన కుటుంబంతో కలిసి మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా రాష్ట్రపతికి 'అమరావతి' కాఫీ టేబుల్ బుక్‌ను బహూకరించారు. ఆ పుస్తకంలోని రాజధాని అమరావతి విశేషాలు, ఫొటోలను రాష్ట్రపతి ఎంతో ఆసక్తిగా తిలకించారు. ఈ క్రమంలోనే ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి చంద్రబాబు దూరదృష్టిని కొనియాడుతూ, ఆయన నిజమైన అభివృద్ధికి చిరునామా అని, ఒక విజనరీ లీడర్ అని రాష్ట్రపతి ప్రశంసల వర్షం కురిపించారు. అంతేకాకుండా, ఎంపీ అప్పలనాయుడి నిబద్ధతను రాష్ట్రపతి ప్రత్యేకంగా అభినందించారు. పార్లమెంట్ సమావేశాలకు ప్రతిరోజూ సైకిల్‌పై రావడం, 100 శాతం హాజరు నమోదు చేసుకోవడంపై సంతోషం వ్యక్తం చేశారు. సంస్కారం, నిరాడంబరత కలిగిన అప్పలనాయుడిని చూస్తుంటే "నన్ను నేను చూసుకున్నట్లే ఉంది" అని అన్నారు.

# కంపెనీల్లో మహిళా బాస్‌లు చాలా తక్కువ.. పార్లమెంటులో కేంద్రం వెల్లడి

- మొదటి పేజి తరువాయి

ఈ మేరకు కేంద్ర కార్పొరేట్ వ్యవహారాల శాఖ సహాయ మంత్రి హర్ష్ మల్హోత్రా సోమవారం లోక్‌సభకు రాతపూర్వక సమాధానం ఇచ్చారు.ఎంసీఏ21 డేటాబేస్ గణాంకాల ప్రకారం, ఈ 500 కంపెనీల్లో మొత్తంగా 860 మంది మహిళలు బోర్డు సభ్యులుగా, డైరెక్టర్లుగా ఉన్నారు. వీరిలో 738 మంది డైరెక్టర్లు, 67 మంది పూర్తికాల డైరెక్టర్లు, 18 మంది అదనపు డైరెక్టర్లు, 12 మంది నామినీ డైరెక్టర్లుగా వ్యవహరిస్తున్నారు. అలాగే, 22 మంది మహిళలు చీఫ్ ఫైనాన్షియల్ ఆఫీసర్లుగా (సీఎఫ్ఓ) బాధ్యతలు నిర్వర్తిస్తున్నట్లు మంత్రి వివరించారు.

కంపెనీల చట్టం-2013 నిబంధనల ప్రకారం, ప్రతి లిస్టెడ్ కంపెనీ బోర్డులో కనీసం ఒక మహిళా డైరెక్టర్‌ను నియమించడం తప్పనిసరి. ఈ నిబంధన అమలులోకి వచ్చిన తర్వాత బోర్డు స్థాయిలో మహిళల సంఖ్య పెరిగినప్పటికీ, సీఈవో, ఎండీ వంటి కీలక పదవుల వద్దకు వచ్చేసరికి వారి సంఖ్య గణనీయంగా తగ్గుతోంది. అయితే, మహిళా డైరెక్టర్లు ఉన్నత నాయకత్వ స్థానాలకు ఎదగడానికి ఎదురవుతున్న అడ్డంకులపై ప్రభుత్వం ఇప్పటివరకు ఎటువంటి ప్రత్యేక అధ్యయనం నిర్వహించలేదని, కొత్త విధానాలు లేదా ప్రోత్సాహకాలు ఏవీ ప్రస్తుతం పరిశీలనలో లేవని మల్హోత్రా స్పష్టం చేశారు.మరోవైపు, మహిళా డైరెక్టర్లను నియమించడంలో విఫలమైన కంపెనీలపై ప్రభుత్వం కఠిన చర్యలు తీసుకుంటోంది. 2021-22 నుంచి 2025-26 మధ్య కాలంలో నిబంధనలు ఉల్లంఘించిన సంస్థలకు సంబంధించి మొత్తం 50 ఉత్తర్వులు జారీ అయ్యాయని, ఆయా సంస్థలపై రూ. 71.01 లక్షల జరిమానా విధించినట్లు మంత్రి పేర్కొన్నారు. దేశవ్యాప్తంగా ప్రస్తుతం క్రియాశీలకంగా ఉన్న మొత్తం కంపెనీల్లో సుమారు 39 లక్షల మంది డైరెక్టర్లు ఉండగా, వారిలో మహిళల సంఖ్య 11.6 లక్షలుగా ఉందని గణాంకాలు వెల్లడిస్తున్నాయి.

# భారత్‌లో డిజిటల్ విప్లవం.. డిజిలాకర్‌కు 72 కోట్లు, ఉమంగ్‌కు 11 కోట్ల యూజర్లు!

దేశంలో డిజిటల్ సేవలు విస్తృతంగా ప్రజలకు చేరువవుతున్నాయని, ప్రభుత్వ ఫ్లాగ్‌షిప్ ప్లాట్‌ఫామ్‌లైన 'డిజిలాకర్', 'ఉమంగ్' అద్భుతమైన వృద్ధిని నమోదు చేస్తున్నాయని కేంద్ర ఎలక్ట్రానిక్స్, ఐటీ శాఖ మంత్రి అశ్విని వైష్ణవ్ తెలిపారు. నేడు రాజ్యసభలో ఆయన మాట్లాడుతూ.. గత మూడేళ్లలో డిజిలాకర్ వినియోగదారుల సంఖ్య 72.43 కోట్లకు చేరిందని, ఈ ప్లాట్‌ఫామ్‌పై 72.86 కోట్ల డాక్యుమెంట్ యాక్సెస్ లావాదేవీలు జరిగాయని వెల్లడించారు. అదే సమయంలో 'ఉమంగ్' ప్లాట్‌ఫామ్‌లో 11.66 కోట్లకు పైగా యూజర్లు నమోదు కాగా, సుమారు 798 కోట్ల లావాదేవీలు నమోదైనట్లు వివరించారు.ప్రధాని నరేంద్ర మోదీ ఆలోచనలకు అనుగుణంగా, టెక్నాలజీని సామాన్య ప్రజలకు దగ్గర చేసే లక్ష్యంతో 2015 జులైలో 'డిజిటల్ ఇండియా' కార్యక్రమాన్ని ప్రారంభించినట్లు మంత్రి గుర్తుచేశారు. ఈ కార్యక్రమంలో భాగంగా పౌర కేంద్రీకృత సేవలను సులభంగా అందించేందుకు అనేక చర్యలు తీసుకున్నామన్నారు. ఈ ఏడాది జులై 31 నాటికి దేశవ్యాప్తంగా ఉమాంగ్ ప్లాట్‌ఫామ్‌పై 2,575 సేవలు (కేంద్రం: 880, రాష్ట్రాలు: 1,695), డిజిలాకర్‌పై 5,437 రకాల డాక్యుమెంట్లు/సేవలు (కేంద్రం: 661, రాష్ట్రాలు: 4,776) అందుబాటులో ఉన్నాయని పేర్కొన్నారు.గ్రామీణ, మారుమూల ప్రాంతాల్లో డిజిటల్ సేవలను అందించేందుకు 'కామన్ సర్వీస్ సెంటర్ల' (సీఎస్‌సీ) నెట్‌వర్క్‌ను ప్రభుత్వం విస్తరించిందని అశ్విని వైష్ణవ్ తెలిపారు. 2026 జూన్ 30 నాటికి గ్రామ పంచాయతీ స్థాయిలో 4,07,122 సీఎస్‌సీలు పనిచేస్తున్నాయని, వీటిలో 70,069 కేంద్రాలను మహిళా పారిశ్రామికవేత్తలు (విలేజ్ లెవల్ ఎంటర్‌ప్రెన్యూర్స్) నిర్వహిస్తుండటం విశేషమని అన్నారు. ప్రభుత్వ, బ్యాంకింగ్, ఆర్థిక, బీమా, పింఛను వంటి అనేక సేవలను ఈ కేంద్రాల ద్వారా అందిస్తున్నట్లు చెప్పారు.

ఉమంగ్, డిజిలాకర్ ప్లాట్‌ఫామ్‌లు మొబైల్ యాప్‌లు, వెబ్ పోర్టల్స్ ద్వారా అందుబాటులో ఉన్నాయని, దీనివల్ల పౌరులు ఎక్కడి నుంచైనా, ఎప్పుడైనా ప్రభుత్వ సేవలను పొందవచ్చని మంత్రి వివరించారు. ఆధార్, ఈ-సైన్, ఏపీఐ సేతు వంటి కీలకమైన డిజిటల్ పబ్లిక్ ఇన్‌ఫ్రాస్ట్రక్చర్‌తో ఈ ప్లాట్‌ఫామ్‌లను అనుసంధానించామని, తద్వారా సురక్షితమైన, కాగితరహిత సేవలు అందించడం సాధ్యమవుతోందని తెలిపారు. ఈ విధానం వల్ల భౌతికంగా ప్రభుత్వ కార్యాలయాలకు వెళ్లే అవసరం తగ్గి, పౌరులకు సమర్థవంతమైన సేవలు అందుతున్నాయని ఆయన స్పష్టం చేశారు.

# జెన్-జీకి ప్రధాని నరేంద్రమోదీ కీలక సూచన

- మొదటి పేజి తరువాయి

తొందరలో కొందరు ప్రమాదకరంగా పట్టాలు దాటుతుంటారని, అటువంటి అనాలోచిత నిర్ణయాలు ప్రాణాంతకమని ఆయన హెచ్చరించారు.యువత తప్పుడు మార్గాలను వీడి, అర్థవంతమైన జీవన గమనాన్ని ఎంచుకోవాలని ప్రధాని మోదీ సూచించారు. "మీరు ఆరాధించే మహనీయుల జీవిత చరిత్రలను తప్పనిసరిగా చదవండి. వాటి ద్వారా స్ఫూర్తి పొంది సరైన మార్గాన్ని కనుగొనవచ్చు" అని ఆయన యువతకు సలహా ఇచ్చారు. ముఖ్యంగా ఆలోచనా విధానాన్ని ప్రభావితం చేసే ఇన్‌ఫ్లుయెన్సర్ల కంటెంట్ పట్ల నిరంతరం జాగ్రత్తగా ఉండాలని ఆయన హితవు పలికారు.

# జగన్‌కు ధైర్యముంటే అసెంబ్లీకి రావాలి.. ఆధారాలతో చర్చకు మేం సిద్ధం

- మొదటి పేజి తరువాయి

ఆమె మీడియాతో మాట్లాడుతూ జగన్‌పై తీవ్రస్థాయిలో విమర్శలు చేశారు."ఎమ్మెల్యేగా గెలిచిన వారికి తమ నియోజకవర్గ సమస్యలను శాసనసభలో ప్రస్తావించడం ప్రాథమిక బాధ్యత. కానీ జగన్‌తో పాటు వైసీపీ ఎమ్మెల్యేలు సభకు హాజరుకాకపోవడం విచారకరం. గతంలో శాసనమండలిని రద్దు చేయాలని తీర్మానం చేసిన జగన్, ఇప్పుడు అదే మండలికి తమ ప్రతినిధులను పంపుతున్నారు. కానీ ప్రజలు ప్రత్యక్షంగా ఎన్నుకున్న ఎమ్మెల్యేలను మాత్రం అసెంబ్లీకి రాకుండా అడ్డుకుంటున్నారు" అని అనిత ఆరోపించారు. ప్రభుత్వంపై చేసే ఆరోపణలకు అసెంబ్లీ కంటే మెరుగైన వేదిక మరొకటి లేదని, తాము ప్రతి అంశంపై చర్చించి సమాధానం చెప్పేందుకు సిద్ధంగా ఉన్నామని స్పష్టం చేశారు.

**ఐదేళ్లలో చేయలేని వారు ఇప్పుడు ఆరోపణలు చేస్తున్నారు**

మెగా డీఎస్సీ నియామకాలపై వైసీపీ చేస్తున్న ఆరోపణలను హోంమంత్రి తీవ్రంగా ఖండించారు. "ఐదేళ్ల పాలనలో ఒక్క డీఎస్సీని కూడా పూర్తి చేయలేని వైసీపీ నేతలు, ఇప్పుడు మేము పారదర్శకంగా నిర్వహిస్తుంటే నిరాధార ఆరోపణలు చేయడం విడ్డూరంగా ఉంది. డీఎస్సీపై ఆధారాలుంటే అసెంబ్లీకి వచ్చి చూపించండి. మంత్రి లోకేశ్ రాజీనామా చేయాలని, సీబీఐ విచారణ జరపాలని డిమాండ్ చేయడం కేవలం రాజకీయ లబ్ధి కోసమే" అని అన్నారు.

కష్టపడి చదివి, కుటుంబాలకు దూరంగా ఉండి, కోచింగ్‌లకు వేల రూపాయలు ఖర్చు చేసి ఉద్యోగాలు సాధించిన యువత ప్రతిభను, వారి కుటుంబాల ఆనందాన్ని అవమానించేలా వైసీపీ నేతలు మాట్లాడుతున్నారని అనిత ఆవేదన వ్యక్తం చేశారు. "మొత్తం డీఎస్సీ నియామకాలే అక్రమమని మాట్లాడితే, ఉద్యోగం సాధించిన వారి కష్టాన్ని, ప్రతిభను కించపరిచినట్లే. రాజకీయాల కోసం యువత భవిష్యత్తుతో, వారి మనోభావాలతో ఆడుకోవద్దు" అని హితవు పలికారు.

**ప్రజా సమస్యల పరిష్కారమే లక్ష్యం**

అంతకుముందు, హోంమంత్రి అనిత పార్టీ కార్యాలయంలో ప్రజల నుంచి వినతులు స్వీకరించారు. రాష్ట్రంలోని వివిధ ప్రాంతాల నుంచి వచ్చిన వారి సమస్యలను ఓపికగా విని, మొత్తం 65 వినతులను స్వీకరించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ, ప్రజల నమ్మకాన్ని నిలబెట్టేలా కూటమి ప్రభుత్వం పనిచేస్తుందని హామీ ఇచ్చారు. 'మాషా అల్లా ఎంటర్‌ప్రైజెస్' బాధితులు తమ గోడును వెళ్లబోసుకోగా, ప్రభుత్వం ఇప్పటికే డీసీపీ తిరుమలేశ్వరరెడ్డి నేతృత్వంలో ప్రత్యేక దర్యాప్తు బృందాన్ని (సిట్) ఏర్పాటు చేసిందని తెలిపారు. బాధితులకు న్యాయం జరిగేలా చూస్తామని, ఆర్థిక మోసాలకు పాల్పడే వారిని ఉపేక్షించబోమని స్పష్టం చేశారు.అలాగే, నాయుడుపేట నుంచి వచ్చిన ఓ తండ్రి తన కుమార్తె చదువు, తన ఉపాధి గురించి మంత్రి దృష్టికి తీసుకురాగా, ఆమె వెంటనే స్పందించారు. చిన్నారిని హాస్టల్‌లో చేర్పించి చదువు కొనసాగించేలా చూడాలని, తండ్రికి ఉపాధి కల్పించే అంశాన్ని పరిశీలించాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. ప్రజల సమస్యలను మానవీయ కోణంలో పరిష్కరించడమే తమ ప్రభుత్వ బాధ్యత అని అనిత పేర్కొన్నారు.

# రాజ్యసభను కుదిపేసిన "లుంగీవాలా" వివాదం

- మొదటి పేజి తరువాయి

దక్షిణాది వాడినని పేర్కొంటూ, ఈ వ్యాఖ్యలపై సుస్మితా దేవ్‌పై హక్కుల ఉల్లంఘన నోటీసు ఇచ్చినట్లు వెల్లడించారు.ఈ ఆరోపణలను సుస్మితా దేవ్ తీవ్రంగా ఖండించారు. తాను అసోంకు చెందిన బెంగాలీనని, వివిధ రాష్ట్రాల వస్త్రధారణ పట్ల తనకు అపారమైన గౌరవం ఉందని స్పష్టం చేశారు. బ్రిట్టాస్ అసత్యాలు చెబుతున్నారని, ఏ విచారణలోనైనా వాస్తవాలు వెలుగులోకి వస్తాయని ఆమె పేర్కొన్నారు. అంతేకాకుండా, మతపరమైన గుర్తింపులపై బ్రిట్టాస్ అనుచిత వ్యాఖ్యలు చేశారంటూ ఆయనపై ఆమె కూడా ప్రివిలేజ్ నోటీసు దాఖలు చేశారు.ఈ వివాదంపై ప్రతిపక్షాలు తీవ్ర నిరసన వ్యక్తం చేశాయి. కొందరు ఎంపీలు పార్లమెంట్ వెలుపల పంచెకట్టుతో నిరసన తెలిపారు. సభా నాయకుడు జె.పి. నడ్డా, పార్లమెంటరీ వ్యవహారాల మంత్రి కిరణ్ రిజిజు జోక్యం చేసుకుని, సభా మర్యాదలను కాపాడాలని సభ్యులను కోరారు. సభ్యులు ఒకరి సాంస్కృతిక సంప్రదాయాలను కించపరిచేలా వ్యాఖ్యలు చేయవద్దని సూచించిన చైర్మన్, ఇరుపక్షాలను తన ఛాంబర్‌కు పిలిచి సమస్య పరిష్కారానికి ప్రయత్నించారు. ప్రస్తుతం ఇరుపక్షాలు అందజేసిన హక్కుల ఉల్లంఘన నోటీసులు చైర్మన్ పరిశీలనలో ఉన్నాయి.

# శాసనమండలిలో ప్రభుత్వాన్ని నిలదీస్తాం

- మొదటి పేజి తరువాయి

స్పోర్ట్స్ కోటాలో మెరిట్ అభ్యర్థులకు తీవ్ర అన్యాయం జరిగిందని, ఆధారాలున్నా ప్రభుత్వం స్పందించడం లేదని బొత్స ఆరోపించారు. దీనికి నైతిక బాధ్యత వహిస్తూ విద్యాశాఖ మంత్రి నారా లోకేశ్ వెంటనే రాజీనామా చేయాలని, ఈ అంశంపై శాసనమండలిలో పోరాడతామని స్పష్టం చేశారు.రాష్ట్రంలో అభివృద్ధి అంతా సీఎం చంద్రబాబు కుటుంబానికి, టీడీపీ నేతలకే పరిమితమైందని విమర్శించారు. ఉద్యోగుల సమస్యలు, ప్రజా సమస్యలన్నింటినీ అసెంబ్లీ వేదికగా లేవనెత్తుతామన్నారు. 40 శాతం ఓటు షేర్ సాధించిన వైసీపీకి ప్రధాన ప్రతిపక్ష హోదా ఇవ్వకపోవడం ప్రజా తీర్పును అవమానించడమేనని మండిపడ్డారు. చట్టసభల్లో నిబంధనల ప్రకారమే నడుచుకుంటామని, ప్రభుత్వాన్ని ప్రతి అంశంలో ఆధారాలతో సహా ఎండగడతామని హెచ్చరించారు.

పెన్ పవర్
MARKAPURAM మార్కాపురం
మార్కాపురం - ప్రకాశం

# ఎస్ఐఆర్ ప్రక్రియను సక్రమంగా, సమగ్రంగా నిర్వహించాలి

-నియోజకవర్గంలో పెరిగిన బూత్‌లపై రాజకీయ పార్టీలతో సమావేశం నిర్వహించాలి

-శామీరపాలెంలో పోలింగ్ బూత్ ఏర్పాటు చేయాలి

-సబ్ కలెక్టర్ కు వినతిపత్రం అందజేసిన వైకాపా నాయకులు





**కందుకూరు పెన్ పవర్, ఆగస్టు 12:**

కందుకూరు నియోజకవర్గంలో రాష్ట్ర ఎన్నికల సంఘం నిర్వహిస్తున్న స్పెషల్ ఇంటెన్సివ్ రివిజన్ లో భాగంగా ఓటర్ల మ్యాపింగ్, వెరిఫికేషన్ ప్రక్రియను సక్రమంగా, సమగ్రంగా నిర్వహించాలని వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ నాయకులు కోరారు. ఈ మేరకు కందుకూరు డివిజన్ సబ్‌కలెక్టర్, నియోజకవర్గం--109 ఎన్నికల రిటర్నింగ్ అధికారి డి. హిమవంశిని స్థానిక సబ్‌కలెక్టర్ కార్యాలయంలో కలిసి వినతిపత్రం అందజేశారు.

ఓటర్ల వెరిఫికేషన్‌కు సంబంధించి నోటీసులు జారీ చేయడంలో నియోజకవర్గంలో జాప్యం జరుగుతోందని నాయకులు తెలిపారు. ఎలాంటి రాజకీయ ఒత్తిళ్లకు తావులేకుండా బీఎల్‌ఓలు స్వేచ్ఛగా, నిష్పక్షపాతంగా వెరిఫికేషన్ నిర్వహించేలా చర్యలు తీసుకోవాలని కోరారు. భారత రాజ్యాంగం కల్పించిన ఓటు హక్కును అర్హులైన ప్రతి పౌరుడికి అందించేలా చర్యలు చేపట్టాలని, అవసరమైతే ఒకటికి మూడుసార్లు పరిశీలించినా అర్హులైన ఓటర్లను జాబితాలో కొనసాగించాలని విజ్ఞప్తి చేశారు.

**ఓట్లు తగ్గి.. బూత్‌లు ఎందుకు పెరిగాయి?....**

నియోజకవర్గంలో సుమారు 18 వేలకుపైగా ఓట్లు తొలగించబడ్డాయని వైఎస్సార్‌సీపీ నాయకులు పేర్కొన్నారు. అదే సమయంలో నియోజకవర్గంలో పోలింగ్ బూత్‌ల సంఖ్య పెరగడంపై ఎన్నికల సంఘం నుంచి స్పష్టమైన వివరణ ఇవ్వాలని డిమాండ్ చేశారు. ఓటర్ల సంఖ్య తగ్గుతున్న సమయంలో బూత్‌ల సంఖ్య ఎందుకు పెరిగిందో రాజకీయ పార్టీలకు వివరించాలని కోరారు. బూత్‌ల విభజన, సరిహద్దుల నిర్ణయం ఏ ప్రాతిపదికన జరిగిందో వివరించేందుకు నియోజకవర్గంలోని గుర్తింపు పొందిన రాజకీయ పార్టీలతో సమావేశం నిర్వహించాలని కోరారు. గతంలో ఈ అంశంపై రాజకీయ పార్టీలకు పూర్తిస్థాయి సమాచారం ఇవ్వలేదని, ఇప్పటికైనా అన్ని గుర్తింపు పొందిన పార్టీలతో సమావేశం ఏర్పాటు చేసి వివరాలు వెల్లడించాలని విజ్ఞప్తి చేశారు.

**శామీరపాలెంలో పోలింగ్ బూత్ ఏర్పాటు చేయాలి...**

కందుకూరు మున్సిపాలిటీ పరిధిలోని ఆనందపురం, శామీరపాలెం ప్రాంతాలను రెండు బూత్‌లుగా విభజించి, రెండు పోలింగ్ బూత్‌లను ఆనందపురంలోనే ఏర్పాటు చేయడంపై నాయకులు అభ్యంతరం వ్యక్తం చేశారు. శామీరపాలెంలో అవసరమైన వసతులు అందుబాటులో ఉన్నప్పటికీ అక్కడ పోలింగ్ బూత్ ఏర్పాటు చేయకపోవడం6, వల్ల స్థానిక ఓటర్లు ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని తెలిపారు. శామీరపాలెం నుంచి ఆనందపురం సుమారు రెండు కిలోమీటర్ల దూరంలో ఉండటంతో మహిళలు, వృద్ధులు, వయోవృద్ధులు ఓటు వేసేందుకు వెళ్లే సమయంలో ఇబ్బందులు పడుతున్నారని పేర్కొన్నారు. స్థానిక ప్రజల సౌకర్యాన్ని దృష్టిలో ఉంచుకుని శామీరపాలెంలో ప్రత్యేక పోలింగ్ బూత్ ఏర్పాటు చేయాలని కోరారు. ఈ అంశంపై వైఎస్సార్‌సీపీ నియోజకవర్గ ఇన్‌చార్జి బుర్రా మధుసూదన్ యాదవ్ ఇప్పటికే ఎన్నికల రిటర్నింగ్ అధికారితో పాటు రాష్ట్ర ఎన్నికల సంఘానికి లిఖితపూర్వకంగా ఫిర్యాదు చేసిన విషయాన్ని వారు గుర్తు చేశారు.

**అర్హులైన ప్రతి ఓటరును జాబితాలో చేర్చాలి.....**

వినతిపత్రంపై సబ్‌కలెక్టర్ హిమవంశి స్పందిస్తూ.. అర్హత కలిగిన ప్రతి ఓటరును ఓటర్ల జాబితాలో చేర్చే విధంగా చర్యలు తీసుకుంటామని తెలిపారు. త్వరలోనే గుర్తింపు పొందిన రాజకీయ పార్టీలతో సమావేశం నిర్వహించి ఎస్ ఐ ఆర్ ప్రక్రియ, బూత్‌ల విభజన తదితర అంశాలపై వివరాలు అందిస్తామని చెప్పారు. సక్రమంగా విధులు నిర్వహించని బీఎల్‌ఓలపై తగిన చర్యలు తీసుకుంటామని, ఆనందపురం బూత్‌లకు సంబంధించిన అంశాన్ని కూడా పరిశీలిస్తామని హామీ ఇచ్చారు. సబ్‌కలెక్టర్‌ను కలిసిన వారిలో కందుకూరు టౌన్ అధ్యక్షుడు షేక్ రఫీ, కందుకూరు మండల అధ్యక్షుడు ఈదర రమేష్, వలేటివారిపాలెం మండల అధ్యక్షుడు అనుమోలు లక్ష్మీనరసింహం, తోకల కొండయ్య, గణేశం గంగిరెడ్డి, ముప్పవరపు కిషోర్, రావులకొల్లు బ్రహ్మానందం, చింతలపూడి రవీంద్ర, చీమల వెంకట రాజా, బిల్లా రమణయ్య, పాలవల్లి అమర్నాథ్ రెడ్డి, వాకా సురేంద్రబాబు, తల్లపనేని గోపి, యద్ల మాధవరెడ్డి, షేక్ రహీం తదితరులు పాల్గొన్నారు.

# గిద్దలూరులో ఆగస్టు 14న జరగాల్సిన ప్రజా సమస్యల వేదిక కార్యక్రమం రద్దు



**గిద్దలూరు పెన్ పవర్ ఆగస్టు 12**

గిద్దలూరు నియోజకవర్గంలో జిల్లా కలెక్టర్, గిద్దలూరు శాసనసభ్యులు ముత్తుముల అశోక్ రెడ్డి ఆధ్వర్యంలో ఈ నెల 14వ తేదీ, శుక్రవారం నిర్వహించాల్సిన ప్రజా సమస్యల వేదిక కార్యక్రమం రద్దు చేయబడినట్లు తెలియజేసినట్లు ఎమ్మెల్యే కార్యాలయం ఒక ప్రకటనలో తెలిపింది ఆగస్టు 15వ తేదీన నిర్వహించనున్న స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు, అలాగే 22వ తేదీన వెలుగొండ ప్రాజెక్టు నీటి సరఫరా ట్రయల్ రన్ కార్యక్రమానికి రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు పర్యటన నేపథ్యంలో చేపట్టాల్సిన ముందస్తు ఏర్పాట్లలో అధికారులు నిమగ్నమై ఉన్నందున, ఆగస్టు 14న నిర్వహించాల్సిన పిజిఆర్ఎస్ కార్యక్రమాన్ని తాత్కాలికంగా రద్దు చేసినట్లు తెలిపారు గిద్దలూరు నియోజకవర్గ ప్రజలు, ప్రజాప్రతినిధులు సంబంధిత అధికారులు ఈ విషయాన్ని గమనించవలసిందిగా ఆ ప్రకటంలో కోరారు. తదుపరి పిజిఆర్ ఎస్ కార్యక్రమం నిర్వహించే తేదీని త్వరలో ప్రకటిస్తామన్నారు.

# టిడిపి క్లస్టర్ యూనిట్ ఇన్చార్జిల సమావేశం




**సి ఎస్ పురం, పెన్ పవర్ ఆగస్టు 12**

మండల కేంద్రంలోని సి.ఎస్.పురం తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో బుధవారం కనిగిరి ఎమ్మెల్యే, ఒంగోలు పార్లమెంట్ టీడీపీ అధ్యక్షులు డాక్టర్ ముక్కు ఉగ్ర నరసింహారెడ్డి ఆదేశాల మేరకు, మండల టీడీపీ అధ్యక్షుల సూచనలతో ప్రతి నెల రెండో బుధవారం నిర్వహించే కార్యక్రమంలో భాగంగా మండల టిడిపి క్లస్టర్ ఇంచార్జీలు, యూనిట్ ఇన్చార్జీలు మరియు టిడిపి నాయకులు సమీక్ష సమావేశం నిర్వహించారు ఈ సందర్భంగా ఇంటింటికీ తెలుగుదేశం పార్టీ కార్యక్రమం అమలు తీరు, ప్రజలకు ప్రభుత్వం అందిస్తున్న అభివృద్ధి, సంక్షేమ పథకాలపై విస్తృతంగా చర్చించారు. రానున్న స్థానిక సంస్థల ఎన్నికలకు పార్టీ శ్రేణులు సన్నద్ధం కావడం, గ్రామస్థాయిలో పార్టీని మరింత బలోపేతం చేయడం, క్లస్టర్, యూనిట్ ఇన్చార్జిలు సమన్వయంతో పనిచేయడం వంటి అంశాలపై చర్చించారు ఈ సమావేశంలో పట్టణ టిడిపి అధ్యక్షులు బత్తుల వెంకటాద్రి, మండల మైనార్టీ సెల్ అధ్యక్షులు కూటగుళ్ల మహబూబ్ బాషా, యూనిట్ ఇన్చార్జి చావా చంద్రశేఖర్, ఐటిడిపి అధ్యక్షులు చింతం నాగభూషణం, దర్శి ఆదినారాయణ, మాజీ ఉప సర్పంచ్ పాములపాటి నరసయ్య, ఆదినారాయణ, క్లస్టర్, యూనిట్ ఇన్చార్జిలు, బూత్ కన్వీనర్లు, గ్రామ పార్టీ అధ్యక్షులు, టిడిపి నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# సకాలంలో టిడిపి కార్యాలయ భవన నిర్మాణ పనులను పూర్తి చేయాలి

- కనిగిరి శాసనసభ్యులు డాక్టర్ ముక్కు ఉగ్ర నరసింహారెడ్డి





**స్టాఫ్ రిపోర్టర్ పెన్ పవర్, ఒంగోలు ఆగస్టు 12**

ఒంగోలు పార్లమెంటు టీడీపీ కార్యాలయ నూతనంగా నిర్మిస్తున్న భవన నిర్మాణ పనులను ఒంగోలు పార్లమెంటు అధ్యక్షులు, కనిగిరి నియోజకవర్గ శాసనసభ్యులు డాక్టర్ ముక్కు ఉగ్ర నరసింహ రెడ్డి పార్టీ కమిటీ సభ్యులతో కలిసి సందర్శించి పరిశీలించారు. ఈ సందర్భంగా భవన నిర్మాణ పనుల పురోగతిని ఆయన అధికారులను, సంబంధిత సిబ్బందిని అడిగి తెలుసుకున్నారు. కార్యాలయ భవన నిర్మాణ పనులను నాణ్యతా ప్రమాణాలను పాటిస్తూ, నిర్ణీత సమయంలో పూర్తి చేయాలని ఆయన సూచించారు. పార్టీ కార్యకలాపాలను మరింత సమర్థవంతంగా నిర్వహించేందుకు కార్యాలయం అన్ని సౌకర్యాలతో అందుబాటులోకి రావడం ఎంతో ఉపయోగకరంగా ఉంటుందని ఆయన పేర్కొన్నారు. టీడీపీ బలోపేతానికి కార్యాలయం కీలక వేదికగా నిలుస్తుందని తెలిపారు. భవన నిర్మాణ పనులను వేగవంతం చేసి త్వరితగతిన పూర్తి చేసేందుకు అవసరమైన చర్యలు తీసుకోవాలని డాక్టర్ ముక్కు ఉగ్ర నరసింహ రెడ్డి సూచించారు. ఈ కార్యక్రమంలో ఒంగోలు పార్లమెంట్ ప్రధాన కార్యదర్శి కొఠారి నాగేశ్వరరావు, ఉపాధ్యక్షురాలు షేక్ ఆరిఫా, కార్యనిర్వహక కార్యదర్శులు గార్లపాటి శ్రీనివాసరావు, కసుకుర్తి అంకరాజు, కార్యదర్శి తంజావూరి శ్రీనివాసమూర్తి, మండపల్లి శ్రీను, జిల్లా మాజీ ఎస్సీ సెల్ అధ్యక్షులు చుండి శ్యామ్, షేక్ మస్తాన్ వలి, కుంచాల శ్రీను, రమేష్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, కార్యాలయ నిర్మాణానికి సంబంధించిన సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# డిప్యూటీ చైర్మన్ పదవికి తూమాటి మాధవరావు

-వైసీపీ తరపున అభ్యర్థిత్వం ప్రకటించిన వైఎస్ జగన్ -ఎమ్మెల్సీలంతా సంపూర్ణ మద్దతు ఇవ్వాలి

-ఎన్నిక సాఫీగా జరిగేలా సమన్వయంతో పనిచేయాలని దిశానిర్దేశం -కందుకూరు నియోజకవర్గానికి చెందిన మాధవరావుకు కీలక అవకాశం





**కందుకూరు పెన్ పవర్, ఆగస్టు 12:**

ఆంధ్రప్రదేశ్ శాసనమండలి డిప్యూటీ చైర్మన్ పదవికి వైఎస్సార్‌సీపీ తరపున ప్రకాశం జిల్లా కందుకూరు నియోజకవర్గానికి చెందిన ఎమ్మెల్సీ తూమాటి మాధవరావు అభ్యర్థిత్వాన్ని పార్టీ అధ్యక్షుడు, మాజీ ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి ప్రకటించారు. దీంతో కందుకూరు నియోజకవర్గ రాజకీయ వర్గాల్లో ఆసక్తి నెలకొంది. మాధవరావుకు పార్టీ అధిష్ఠానం కీలక బాధ్యత అప్పగించడంపై వైఎస్సార్‌సీపీ శ్రేణులు హర్షం వ్యక్తం చేస్తున్నాయి. తాడేపల్లిలోని వైఎస్సార్‌సీపీ కేంద్ర కార్యాలయంలో శాసనమండలి డిప్యూటీ చైర్మన్ ఎన్నికకు సంబంధించి పార్టీ ఎమ్మెల్సీలతో నిర్వహించిన సమావేశంలో వైఎస్ జగన్ ఈ నిర్ణయాన్ని వెల్లడించారు. ప్రస్తుతం శాసనమండలి డిప్యూటీ చైర్మన్ పదవి ఖాళీగా ఉందని, త్వరలోనే ఎన్నిక ప్రక్రియ ప్రారంభం కానున్న నేపథ్యంలో పార్టీ తరఫున తూమాటి మాధవరావును అభ్యర్థిగా ప్రతిపాదించాలని నిర్ణయించినట్లు తెలిపారు.

**ఎమ్మెల్సీలకు జగన్ దిశానిర్దేశం....**

మాధవరావు అభ్యర్థిత్వానికి వైఎస్సార్‌సీపీకి చెందిన ఎమ్మెల్సీలంతా సంపూర్ణ మద్దతు ఇవ్వాలని వైఎస్ జగన్ సూచించారు. ఎన్నిక ప్రక్రియ ఎలాంటి అవాంతరాలు లేకుండా సాఫీగా జరిగేలా ప్రతి ఎమ్మెల్సీ బాధ్యతాయుతంగా వ్యవహరించాలని, పరస్పర సమన్వయంతో ముందుకు సాగాలని దిశానిర్దేశం చేశారు.

పార్టీ నిర్ణయానికి అనుగుణంగా ప్రతి ఒక్కరూ సమష్టిగా పనిచేయాలని, డిప్యూటీ చైర్మన్ ఎన్నికలో మాధవరావు విజయానికి అవసరమైన చర్యలను సమన్వయంతో చేపట్టాలని జగన్ స్పష్టం చేసినట్లు పార్టీ వర్గాలు తెలిపాయి.

**కందుకూరుకు కీలక అవకాశం.....**

తూమాటి మాధవరావు ప్రకాశం జిల్లా కందుకూరు నియోజకవర్గానికి చెందిన నాయకుడు కావడంతో ఆయన అభ్యర్థిత్వానికి ప్రత్యేక ప్రాధాన్యత ఏర్పడింది. శాసనమండలిలో డిప్యూటీ చైర్మన్ వంటి కీలక పదవికి కందుకూరు ప్రాంతానికి చెందిన నాయకుడిని పార్టీ ప్రతిపాదించడం పట్ల స్థానిక వైఎస్సార్‌సీపీ శ్రేణుల్లో ఉత్సాహం నెలకొంది.

మాధవరావుకు పార్టీ అధిష్ఠానం పూర్తి మద్దతు ప్రకటించడం, ఎమ్మెల్సీలందరూ సమన్వయంతో పనిచేయాలని జగన్ ఆదేశించడం ఆయన అభ్యర్థిత్వంపై పార్టీ ఎంత ప్రాధాన్యత ఇస్తోందో వెల్లడిస్తోందని పార్టీ నాయకులు పేర్కొన్నారు.

**శ్రేణుల్లో హర్షం....**

డిప్యూటీ చైర్మన్ పదవికి తూమాటి మాధవరావును వైఎస్సార్‌సీపీ తరపున ఎంపిక చేయడంపై కందుకూరు నియోజకవర్గంలోని పార్టీ నాయకులు, కార్యకర్తలు హర్షం వ్యక్తం చేశారు. మాధవరావు అభ్యర్థిత్వం పార్టీకి మరింత బలాన్ని చేకూర్చుతుందని వారు ఆశాభావం వ్యక్తం చేశారు. కందుకూరు ప్రాంతానికి చెందిన నాయకుడికి శాసనమండలిలో కీలక పదవి దక్కే అవకాశం రావడం స్థానికంగా గర్వకారణమని పలువురు నాయకులు పేర్కొన్నారు. పార్టీ అధిష్ఠానం తీసుకున్న నిర్ణయానికి అనుగుణంగా మాధవరావు ఎన్నికకు సంపూర్ణ సహకారం అందిస్తామని వారు తెలిపారు. కందుకూరు నుంచి శాసనమండలి కీలక పదవికి తూమాటి మాధవరావు అభ్యర్థిత్వం ఖరారు కావడంతో రానున్న డిప్యూటీ చైర్మన్ ఎన్నికపై రాజకీయ వర్గాల్లో ఉత్కంఠ నెలకొంది.

## గిద్దలూరు పీ జీ ఆర్ ఎస్ కార్యక్రమం వాయిదా

# కలెక్టర్ కార్యాలయ



**గిద్దలూరు పెన్ పవర్ ఆగస్టు 12**

ఈ నెల 14వ తేదీన గిద్దలూరులో నిర్వహించదలచిన ఒక నెల -ఒక నియోజకవర్గం- నాలుగు పర్యటనలు (నియోజకవర్గ స్థాయి కార్యక్రమాన్ని వాయిదా వేస్తున్నట్లు జిల్లా కలెక్టర్ ఎం. విజయ సునీత తెలిపారు. స్వాతంత్ర దినోత్సవ ఏర్పాట్లు, తదితర పరిస్థితుల దృష్ట్యా ఈ కార్యక్రమాన్ని వాయిదా వేస్తున్నట్లు ఆమె తెలియజేశారు. కార్యక్రమానికి సంబంధించి తేదీని తర్వాత ప్రకటిస్తామని కలెక్టర్ పేర్కొన్నారు.

# మార్కాపురం జిల్లా కేంద్రంలో సైనిక సంక్షేమ కార్యాలయం ఏర్పాటు చేయాలి



**గిద్దలూరు, పెన్ పవర్ ,ఆగస్ట్ 12**

కొత్తగా ఏర్పడిన మార్కాపురం జిల్లా కేంద్రంలోని కలెక్టరేట్ లో తాత్కాలికంగా జిల్లా సైనిక సంక్షేమ కేంద్రాన్ని ఏర్పాటుకు చొరవ తీసుకోవాలని మార్కాపురం జిల్లా సైనిక సంక్షేమ అధికారి అబ్దుల్ రహీం ను మాజీ సైనికులు కోరారు. గిద్దలూరు పట్టణంలో బలిజ సంఘం కమ్యూనిటీ హాల్ లో బుధవారం జరిగిన అవగాహన సదస్సులో మాజీ సైనికులకు, వితంతువులకు,వారి సంతానానికి ప్రభుత్వాల ద్వారా అందిస్తున్న సంక్షేమ పథకాలపై అవగాహన కల్పించారు. 80వ స్వాతంత్ర్య దినోత్సవం సందర్భంగా హర్ ఘర్ తిరంగ్ కార్యక్రమంలో మాజీ సైనిక కుటుంబాల సభ్యులు ఉత్సాహంగా పాల్గొనాలని కోరారు. ఈ కార్యక్రమంలో మాజీ సైనిక జె.ఎ.సి ప్రతినిధులు కెప్టెన్ జిసి అంకన్న, పి.శ్రీనివాసులు, ఎస్. వేణుగోపాల్, కెపి వెంకటేశ్వర్లు, డి. శ్యామ్సన్,పి. గురువారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# ఎన్ఎంఎంఎస్‌కు శాఖవరం విద్యార్థి ఎంపిక

### -జాతీయ ఉపకార వేతన పరీక్షలో ప్రతిభ చాటిన దేపూరి మురారి

**వలేటివారిపాలెం పెన్ పవర్, ఆగస్టు 12:**



మండలంలోని శాఖవరం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో 8వ తరగతి చదువుతున్న పేద విద్యార్థి దేపూరి మురారి జాతీయ ఉపకార వేతన పథకం పరీక్షలో అర్హత సాధించాడు.

2025--26 విద్యా సంవత్సరానికి నిర్వహించిన జాతీయ ఉపకార వేతన పరీక్షలో మురారి ప్రతిభ కనబరిచి అర్హత సాధించడం పట్ల పాఠశాల ఉపాధ్యాయులు, విద్యార్థులు హర్షం వ్యక్తం చేశారు. పేద కుటుంబానికి చెందిన విద్యార్థి కష్టపడి చదివి జాతీయ స్థాయి ఉపకార వేతనానికి ఎంపిక కావడం అభినందనీయమని పలువురు పేర్కొన్నారు. ఈ సందర్భంగా మండల విద్యాశాఖాధికారులు మాల్యాద్రిరెడ్డి, మల్లికార్జున, పాఠశాల ఇన్‌చార్జి ప్రధానోపాధ్యాయులు కేశవులు, ఉపాధ్యాయ బృందం, బోధనేతర సిబ్బంది విద్యార్థి మురారిని అభినందించారు. భవిష్యత్తులో మరింత ఉన్నత స్థాయికి ఎదగాలని ఆకాంక్షించారు.

# విద్యార్థులకు చేయూతనందించిన దాతలు



**కందుకూరు పెన్ పవర్, ఆగస్టు 12**

మండల పరిధిలోని కొండి కందుకూరు పాఠశాలలో విద్యార్థులకు పలువురు దాతలు వివిధ రకాలుగా చేయూత అందించారు. విద్యార్థుల అవసరాలను గుర్తించి నోటు పుస్తకాలు, పెన్నులు, పలకలతో పాటు ఆర్థిక సహాయం అందించడం పట్ల పాఠశాల ఉపాధ్యాయులు, విద్యార్థులు హర్షం వ్యక్తం చేశారు. రావి మాల్యాద్రి తన భార్య పుట్టినరోజును పురస్కరించుకుని పాఠశాల విద్యార్థులకు నోటు పుస్తకాలు, పెన్నులు, పలకలు, స్నాక్స్ పంపిణీ చేశారు. పుట్టినరోజు వేడుకలను విద్యార్థులకు ఉపయోగపడే సేవా కార్యక్రమంగా నిర్వహించడం అభినందనీయమని పలువురు పేర్కొన్నారు. అదేవిధంగా రెబ్బవరపు మాల్యాద్రి విద్యార్థుల యూనిఫాం కుట్టుకూలి కోసం రూ.10,000 ఆర్థిక సహాయం అందించారు. విద్యార్థుల అవసరాలకు స్పందించి ఆర్థిక సహాయం అందించడం పట్ల పాఠశాల యాజమాన్యం కృతజ్ఞతలు తెలిపింది. గుమ్మ శ్రీనివాసులు విద్యార్థులకు పెన్నులు అందజేసి తన వంతు సహకారం అందించారు. అలాగే ఒక్కమంతుల శ్రీనివాసరావు, ఒక్కమంతుల ఏడుకొండలు పాఠశాలలో విద్యార్థులకు అవసరమైన రన్నింగ్ వాటర్ సప్లై, మౌటల్ ఏర్పాటుకు సహాయం చేసేందుకు ముందుకు వచ్చారు. ఈ కార్యక్రమంలో ఎంఈఓ నాగకుమార శర్మ, పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు సౌందర్య, ఉపాధ్యాయుడు నాజర్‌వలీ, ఎస్ఎంసీ చైర్మన్ యశోద తదితరులు పాల్గొన్నారు. విద్యార్థుల విద్యాభివృద్ధి, మౌలిక వసతుల కల్పనకు దాతలు ముందుకు రావడం పట్ల వారు అభినందనలు తెలిపారు. విద్యార్థుల అవసరాలకు అనుగుణంగా సమాజంలోని దాతలు, స్వచ్ఛంద సంస్థలు మరింతగా సహకరించాలని ఈ సందర్భంగా పాఠశాల సిబ్బంది ఆకాంక్షించారు.

# డ్రైనేజీ కాలువ స్థల పరిశీలన

### కలెక్టర్ ఆదేశాల మేరకు అధికారుల తనిఖీలు.

**అద్దంకి, ఆర్.సి(పెన్ పవర్) ఆగస్టు 12**

జే.పంగులూరు మండలం, తూర్పు తక్కెళ్లపాడు గ్రామంలో డ్రైనేజీ కాలువ నిర్మాణానికి సంబంధించిన స్థలాన్ని తహసీల్దార్ సింగారావు, ఎంపీడీవో బుధవారం క్షేత్రస్థాయిలో పరిశీలించారు. ఇటీవల తూర్పు తక్కెళ్లపాడు గ్రామంలో నిర్వహించిన 'పల్లెనిద్ర' కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ పాల్గొని గ్రామస్తుల సమస్యలను అడిగి తెలుసుకున్నారు. పల్లెనిద్ర సందర్భంగా గ్రామంలో మురుగునీటి పారుదల సౌకర్యం లేక స్థానికులు ఎదుర్కొంటున్న ఇబ్బందులను కలెక్టర్ దృష్టికి తీసుకెళ్లారు. దీనిపై సానుకూలంగా స్పందించిన కలెక్టర్ గ్రామంలో తక్షణమే డ్రైనేజీ కాలువ ఏర్పాటుకు చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు. ఉన్నతాధికారుల ఉత్తర్వుల మేరకు అధికారులు తూర్పు తక్కెళ్లపాడు గ్రామంలో పర్యటించారు. కాలువ నిర్మించాల్సిన మార్గాన్ని, స్థలాన్ని పరిశీలించి తగిన సూచనలు చేశారు. త్వరితగతిన పనులు పూర్తయితే గ్రామంలో మురుగునీటి నిల్వ సమస్య తీరి, పారిశుధ్యం మెరుగుపడుతుందని అధికారులు తెలిపారు. ఈ కార్యక్రమంలో స్థానిక పంచాయతీ అధికారులు, గ్రామాధికారులు పాల్గొన్నారు.



# అధికార పార్టీ కనుసన్నల్లో పనిచేసే బీఎల్‌ఓలపై చర్యలు తీసుకోవాలి

### -ఓటర్ల మ్యాపింగ్, వెరిఫికేషన్‌లో అక్రమాలకు తావివ్వొద్దు

### -సబ్‌కలెక్టర్‌కు ఫిర్యాదు చేసిన మండల బూత్ కన్వీనర్ చీమల రాజా

**కందుకూరు, పెన్ పవర్, ఆగస్టు 12:**

ప్రత్యేక ఇంటెన్సివ్ రివిజన్ ఓటర్ల వెరిఫికేషన్ ప్రక్రియలో బూత్ స్థాయిలో బీఎల్‌ఓలు నిష్పక్షపాతంగా వ్యవహరించేలా చర్యలు తీసుకోవాలని కందుకూరు మండల బూత్ కన్వీనర్ చీమల రాజా కోరారు. ఈ మేరకు కందుకూరు డివిజన్ సబ్‌కలెక్టర్, కందుకూరు నియోజకవర్గం--109 ఎన్నికల రిటర్నింగ్ అధికారి ను కలిసి ఫిర్యాదు చేశారు. ఓగూరు గ్రామంలోని బూత్ నంబర్లు 164, 165, 167 పరిధిలో ఇప్పటివరకు మ్యాపింగ్ పూర్తికాని ఓటర్లకు నోటీసులు జారీ చేయలేదని ఆయన ఆరోపించారు. ఎస్ ఐ ఆర్ ఓటర్ల వెరిఫికేషన్ కార్యక్రమంలో భాగంగా సంబంధిత ఓటర్లకు నోటీసులు, మ్యాపింగ్, వెరిఫికేషన్ ప్రక్రియపై తమ పార్టీ బూత్ లెవల్ ఏజెంట్లకు ఎలాంటి సమాచారం ఇవ్వడం లేదని తెలిపారు.

కొంతమంది బీఎల్‌ఓలు అధికార పార్టీ నాయకుల ఒత్తిళ్లకు లోబడి పనిచేస్తున్నారనే ఆరోపణలు వస్తున్నాయని చీమల రాజా పేర్కొన్నారు. అధికార పార్టీకి అనుకూలమైన ఓట్లను మాత్రమే ఉంచుతూ, ప్రతిపక్షాలకు చెందినవిగా భావిస్తున్న ఓట్లు, సామాన్య ప్రజల ఓట్ల మ్యాపింగ్ విషయంలో నిర్లక్ష్యం చేస్తున్నారని ఆరోపించారు. ఈ పరిస్థితి కొనసాగితే



అర్హులైన సామాన్య ఓటర్లు తమ ఓటు హక్కును కోల్పోయే ప్రమాదం ఉందని ఆందోళన వ్యక్తం చేశారు.

**ప్రతి ఓటును రక్షించాలి....:** నియోజకవర్గంలో ఓటర్ల మ్యాపింగ్, వెరిఫికేషన్ ప్రక్రియను పారదర్శకంగా నిర్వహించేలా బీఎల్‌ఓలకు స్పష్టమైన ఆదేశాలు జారీ చేయాలని చీమల రాజా సబ్‌కలెక్టర్‌ను కోరారు. నిబంధనలకు విరుద్ధంగా వ్యవహరిస్తున్న అధికారులపై తగిన చర్యలు తీసుకోవాలని విజ్ఞప్తి చేశారు. ఈ సందర్భంగా వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు ఈదర్ రమేష్ మాట్లాడుతూ ఓటర్ల వెరిఫికేషన్‌కు సంబంధించిన గడువును మరికొంతకాలం పొడిగించాలని కోరారు.



ఉపాధి, ఇతర పనుల నిమిత్తం నగరాలకు వలస వెళ్లిన ప్రజలు తిరిగి వచ్చి తమ ఓటర్ల వివరాలను పరిశీలించుకుని వెరిఫికేషన్ ప్రక్రియలో పాల్గొనేందుకు అదనపు సమయం ఉపయోగపడుతుందని తెలిపారు. దీనిపై సబ్‌కలెక్టర్ స్పందిస్తూ నియోజకవర్గ ప్రజల అవసరాలను దృష్టిలో ఉంచుకుని ఓటర్ల వెరిఫికేషన్ షెడ్యూల్‌పై తగిన నిర్ణయం తీసుకుంటామని తెలిపారు. అర్హత కలిగిన ప్రతి ఓటును జాబితాలో చేర్చే విధంగా చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారు.

# తమ్మవరంలో ఘనంగా 'హర్ ఘర్ తిరంగా'

### పరిసరాల పరిశుభ్రత లక్ష్యంగా 'స్వచ్ఛ పథం'



**అద్దంకి, ఆర్.సి(పెన్ పవర్) ఆగస్టు 12:**

కొరిశపాడు మండలం, తమ్మవరం గ్రామ సచివాలయంలో బుధవారం 'హర్ ఘర్ తిరంగా', 'స్వచ్ఛ పథం' కార్యక్రమాలను అధికారులు ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమాల్లో కొరిశపాడు ఎంపీడీవో రాజ్యలక్ష్మి పాల్గొని ప్రజలకు, సిబ్బందికి దిశానిర్దేశం చేశారు. భారత స్వాతంత్ర్య దినోత్సవాన్ని పురస్కరించుకుని ప్రజల్లో జాతీయ భావాన్ని పెంపొందించే లక్ష్యంతో 'హర్ ఘర్ తిరంగా' కార్యక్రమాన్ని చేపట్టారు. ఈ సందర్భంగా ఎంపీడీవో మాట్లాడుతూ.. ప్రతి ఇంటిపై జాతీయ జెండాను సగర్వంగా ఎగురవేయాలని పిలుపునిచ్చారు. స్వాతంత్ర్య సమరయోధుల త్యాగాలను ప్రతి ఒక్కరూ స్మరించుకోవాలని, భావితరాలకు దేశభక్తిని చాటిచెప్పాలని ఆమె సూచించారు. ఈ సందర్భంగా పరిసరాల పరిశుభ్రత ప్రాముఖ్యతను వివరిస్తూ 'స్వచ్ఛ పథం' కార్యక్రమాన్ని నిర్వహించారు. పారిశుధ్య నిర్వహణపై ప్రజలకు అవగాహన కల్పించారు. గ్రామ వీధులు, సచివాలయ పరిసరాలను నిత్యం శుభ్రంగా ఉంచుకోవాలని అధికారులకు,



గ్రామస్తులకు సూచించారు. ప్రజలందరూ భాగస్వాములై తమ్మవరం గ్రామాన్ని స్వచ్ఛమైన ఆదర్శ గ్రామంగా తీర్చిదిద్దాలని కోరారు. ఈ కార్యక్రమాల్లో పంచాయతీ కార్యదర్శి, గ్రామ సచివాలయ సిబ్బంది, స్థానిక అధికారులు, వాలంటీర్లు, గ్రామస్తులు ఉత్సాహంగా పాల్గొన్నారు.

# ప్రజా గాయకుడు గద్దర్ చిరస్మరణీయుడు



**కందుకూరు పెన్ పవర్, ఆగస్టు 12:**

ప్రజా గాయకుడు సామాజిక చైతన్యమై ఎగసిన విప్లవ కెరటం ప్రజల గుండెల్లో నిలిచిన అమర గాయకుడు గద్దర్ చిరస్మరణీయుడిగా ప్రజా బాహుళయంలో నిలిచిపోతారని మూడవ వర్ధంతి సభలో మాట్లాడిన వక్తలు అభిప్రాయపడ్డారు. కందుకూరు పట్టణంలోని రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ విగ్రహ కూడలి వద్ద గద్దర్ అభిమానుల ఆధ్వర్యంలో వర్ధంతి సభ నిర్వహించారు. ఈ కార్యక్రమాన్నికి ప్రముఖ అంబేద్కరిస్ట్ గేరా చిరంజీవి అధ్యక్షత వహించి మాట్లాడుతూ గద్దర్ మరికొంత కాలం జీవించి ఉంటే దళిత బహుజన శ్రామిక బలహీన వర్గాల ప్రజలు పక్షాన నిలబడి పోరాడే వారని అన్నారు. జాషువా సాహిత్య సాంస్కృతిక సంస్థ అధ్యక్షులు ముప్పవరపు కిషోర్ మాట్లాడుతూ విప్లవ సాహిత్య సాంస్కృతిక కళాకారునిగా, కవిగా, రచయితగా గద్దర్ విప్లవ శ్రామిక కూలి తల్లి పక్షాన పాడిన వాడు గద్దర్. కార్మిక,కర్షక,విద్యార్థి, ఉద్యోగ,శ్రమైక జీవనసౌందర్య, పకృతి కవిత్వాన్ని ఆటగా, పాటగా మలిచిన యోధుడని కొనియాడారు. ప్రజాయుద్ధనౌకగా తన అంబులపొదిలో తాడిత, పీడిత, బాధితుల బాధలను, గాథలను గానం చేసే రాగాలను పొదిగాడని అన్నారు. మహాకవి గుర్రం జాషువా అన్నట్లు కుల మతాల గీతలు ఎన్ని గీసిన కట్టుబడని విశ్వనరుడు గద్దర్ అని అన్నారు. ఉపాసక గాండ్ల హరిప్రసాద్ మాట్లాడుతూ గద్దర్ చివరి రోజుల్లో అంబేద్కరిస్ట్ గా మారి బౌద్ధాన్ని ఆచరించారని గుర్తు చేశారు. ముందుగా రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పిస్తూ అంబేద్కర్ ఆశయ సాధనకు కృషి చేస్తామని నినాదాలు చేశారు. సభ ప్రారంభంలో విప్లవ యోధుడు అమర గాయకుడు గద్దర్ చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ప్రారంభంలో ఈ మధ్యకాలంలో అమరులైన విప్లవ గాయకులు, వాగ్గేయకారులు అరుణోదయ నాగన్న, రామారావు, వంగపండు ప్రసాదు, గద్దర్ స్మృతికి సభ మొత్తం లేచి నిలబడి రెండు నిమిషాలు మౌనం పాటించి జోహార్లు అర్పించారు. ఈ కార్యక్రమంలో ప్రముఖ గాయకుడు పొనుగోటి ప్రభాకర్ గద్దర్ పైన రాసి రాగాలను సమకూర్చి పాడిన పాటలు సభికులను ఆకర్షించాయి. ఈ కార్యక్రమంలో బి వెంకటేశ్వర్లు,కల్లగుంట మోహన్ రావు, షేక్ అబ్దుల్లా, శ్రీరామ చిన్నమాల కొండయ్య, కట్టాసుచరిత షేక్ రహీమ్ గేరా.మనోహర్, చనమాల కోటేశ్వరరావు, తదితరులు పాల్గొన్నారు.

# మాజీ సీఎం వైఎస్ జగన్ ను కలిసిన దద్దాల

**సి ఎస్ పురం, పెన్ పవర్ ఆగస్టు 12**

వైయస్ఆర్ కాంగ్రెస్ పార్టీ అధినేత, మాజీ ముఖ్యమంత్రి వైయస్ జగన్ మోహన్ రెడ్డి గారిని తాడేపల్లిలోని వైఎస్సార్‌సీపీ కేంద్ర కార్యాలయంలో బుధవారం కనిగిరి నియోజకవర్గం వైయస్ఆర్‌సీపీ ఇంచార్జ్ డాక్టర్ దద్దాల నారాయణ యాదవ్ మర్యాదపూర్వకంగా కలిసి పూల మొక్క అందజేశారు ఈ సందర్భంగా డీఎస్సీ లో జరిగిన అక్రమాలపై సీబీఐ విచారణ జరిపించాలని, మంత్రి నారా లోకేష్ రాజీనామా చేయాలనీ,ఫీజు రీయింబర్స్మెంట్ బకాయిలు విడుదల చేయాలని,హామీ మేరకు నిరుద్యోగ వృతి రూ. 3 వేలు వెంటనే ఇవ్వాలని కూటమి ప్రభుత్వాన్ని డిమాండ్ చేస్తూ కనిగిరి నియోజకవర్గ కేంద్రంలో ఇటీవల నిర్వహించిన రిలే నిరాహార దీక్షలు సందర్భంగా మొదటి రోజు దీక్ష భగ్నం తో పాటు పార్టీ నాయకులు, కార్యకర్తలపై నమోదు చేసిన అక్రమ కేసులు,తన అక్రమ అరెస్టుతో పాటు పలు కీలక అంశాలు జగన్ కు వివరించినట్లు ఇంచార్జ్ దద్దాల నారాయణ యాదవ్ తెలిపారు. అక్రమ కేసులకు ఎవరూ అధైర్య పడవద్దని,నాతో పాటు మన పార్టీ లీగల్ సెల్ అండగా ఉంటుందని భరోసా కల్పించారన్నారు. ఇదే విధంగా ప్రజా సమస్యలపై పోరాడాలని దిశానిర్దేశం చేశారన్నారు. నియోజకవర్గంలో పార్టీ కార్యక్రమాలు నిర్వహణ, కష్టకాలంలో కార్యకర్తలకు, నాయకులు అండగా నిలబడుతున్న తీరుకు, రిలే నిరాహార దీక్షలు, నిరసన ర్యాలీ విజయవంతం పట్ల వైఎస్ జగన్ సంతృప్తి వ్యక్తం చేసి అభినందించినట్లు పత్రికా ప్రకటనలో దద్దాల నారాయణ యాదవ్ తెలిపారు.

# ఆధునిక సాగు పద్ధతులలో అధిక దిగుబడులు సాధించాలి

### వ్యవసాయాధికారి పి మధుబాబు



**సి ఎస్ పురం, పెన్ పవర్ ఆగస్టు 12**

మండలంలోని అంబవరం మరియు కొత్తపల్లి గ్రామాల్లో బుధవారం ఆత్మ ఆధ్వర్యంలో వరి, మొక్కజొన్న వంటల్లో సమగ్ర యజమాన్య పద్ధతులపై ప్రదర్శన క్షేత్రాలను నిర్వహించారు ఈ సందర్భంగా మండల వ్యవసాయాధికారి పి మధుబాబు పాల్గొని రైతులకు పంటల సాగులో పాటించాల్సిన ఆధునిక పద్ధతులపై మరియు ఎల్నినో ప్రభావం మరియు సమగ్ర యాజమాన్య పద్ధతులపై అవగాహన కల్పించారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మొక్కజొన్న పంటలో కత్తెర పురుగు నివారణ గురించి వివరించారు పంటల్లో లింగాకర్షణ బుట్టలు వాడాలని రైజోబియం అజిటో బాక్టీరియా వంటి జీవన ఎరువులు వాడాలని అలాగే వరి పంటల్లో వచ్చే అగ్గి తెగులు మెడవిరుపు తెగులు వాటి నివారణ గురించి రైతులకు వివరించారు.పంట వేసిన రైతులు రైతు సేవా కేంద్రం అధికారులను సంప్రదించి ఈ పంట నమోదు చేసుకుని పంటల భీమా పథకాన్ని ఉపయోగించుకావాలని తెలిపారు. ఆత్మ బీటీఎం సురేఖ మాట్లాడుతూ ప్రదర్శన క్షేత్రాలు రైతు శిక్షణా కార్యక్రమాల ద్వారా రైతులు వ్యవసాయ సాంకేతిక పద్ధతులపై అవగాహన పెంచుకోవాలని అన్నారు ఈ కార్యక్రమంలో గ్రామ వ్యవసాయ సహాయకులు వి.చిరంజీవి, రైతుల పాల్గొన్నారు.

# చిన్న ఓబులేసు గారికి నివాళులు టీడీపీ నాయకులు

### ముత్తుముల క్రిష్ణ కిశోర్



**గిద్దలూరు పెన్ పవర్ ఆగస్టు 12**

గిద్దలూరు పట్టణంలోని 19 వ వార్డు; కొత్తపల్లి గ్రామంలో ఉండే వార్డు నాయకులు బలగాని నరసింహులు తండ్రి బలగాని చిన్న ఓబులేసు (82) అనారోగ్యంతో మరణించిన విషయం తెలుసుకున్న తెలుగుదేశం పార్టీ నాయకులు ముత్తుముల క్రిష్ణ కిశోర్ రెడ్డి వారి నివాసం కు వెళ్లి పూల మాలతో ఘనంగా నివాళులు అర్పించారు. కార్యక్రమంలో పట్టణ అధ్యక్షులు, పట్టణ వార్డు నాయకులు తదితరులు పాల్గొని నివాళులు అర్పించారు.



# అంగన్వాడీ కార్యకర్తలకు జ్ఞానజ్యోతి శిక్షణ





**పుల్లల చెరువు పెన్ పవర్ ఆగస్టు 12**

అంగన్వాడీ కేంద్రాలకు వచ్చే చిన్నారుల్లో ప్రాథమిక విద్యా ప్రమాణాలను పెంపొందించడంతో పాటు, వారి మానసిక, శారీరక, సామాజిక వికాసానికి దోహదపడేలా జ్ఞానజ్యోతి కార్యక్రమంపై అంగన్వాడీ కార్యకర్తలకు శిక్షణ కార్యక్రమం నిర్వహించారు. పుల్లల చెరువు మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో నిర్వహించిన ఈ శిక్షణలో అంగన్వాడీ కార్యకర్తలకు చిన్నారుల అభ్యసన సామర్థ్యాలను మెరుగుపరిచే వివిధ బోధనా పద్ధతులపై అవగాహన కల్పించారు.

చిన్నారుల జీవితంలో ప్రాథమిక దశ అత్యంత కీలకమైనదని శిక్షకులు పేర్కొన్నారు. ఈ వయస్సులోనే పిల్లల్లో విద్యపై ఆసక్తి, సృజనాత్మకత, ఆలోచనా శక్తి, భాషా నైపుణ్యాలు, సామాజిక నైపుణ్యాలు అభివృద్ధి చెందేలా అంగన్వాడీ కేంద్రాల్లో ఆహ్లాదకరమైన అభ్యసన వాతావరణాన్ని కల్పించాలని సూచించారు. పిల్లలను కేవలం పుస్తకాలు, అక్షరాలు, సంఖ్యలకే పరిమితం చేయకుండా ఆటలు, పాటలు, కథలు, చిత్రాలు, బొమ్మలు, వివిధ రకాల కార్యకలాపాల ద్వారా బోధిస్తే వారు సులభంగా విషయాలను అర్థం చేసుకుంటారని తెలిపారు. ఆటలతోనే అభ్యసనకు బాట చిన్నారులకు ఆటలంటే సహజమైన ఆసక్తి ఉంటుందని, అదే ఆసక్తిని విద్యాభ్యాసానికి అనుసంధానం చేయాలని శిక్షకులు సూచించారు. ఆటలు, పాటలు, కథలు, చిత్రలేఖనం వంటి సృజనాత్మక కార్యకలాపాల ద్వారా పిల్లల్లో భాషా పరిజ్ఞానం, జ్ఞాపకశక్తి, పరిశీలనా సామర్థ్యం, సమస్య పరిష్కార నైపుణ్యాలు పెంపొందించవచ్చని వివరించారు. ప్రతి చిన్నారి అభ్యసన స్థాయిని గుర్తించి, వారి సామర్థ్యానికి అనుగుణంగా బోధనా విధానాలను మార్చుకోవాలని తెలిపారు. క్షేత్రస్థాయిలో అమలు చేయాలి. శిక్షణలో నేర్చుకున్న అంశాలను అంగన్వాడీ కార్యకర్తలు తమ కేంద్రాల్లో సమర్థవంతంగా అమలు చేయాలని అధికారులు సూచించారు. పిల్లలతో స్నేహపూర్వకంగా మెలుగుతూ, వారి అభిప్రాయాలను తెలుసుకుని, ప్రశ్నలు అడిగేలా ప్రోత్సహించాలని చెప్పారు. చిన్నారుల శారీరక ఎదుగుదలతో పాటు మానసిక వికాసం, భాషా అభివృద్ధి, సామాజిక ప్రవర్తనపై కూడా ప్రత్యేక దృష్టి సారించాలని సూచించారు. జ్ఞానజ్యోతి కార్యక్రమం ద్వారా అంగన్వాడీ కేంద్రాల్లో ప్రాథమిక విద్యకు మరింత బలమైన పునాది ఏర్పడుతుందని, చిన్నారుల్లో అభ్యసన సామర్థ్యాలను పెంపొందించేందుకు కార్యకర్తలు కీలక పాత్ర పోషించాలని అధికారులు పేర్కొన్నారు. శిక్షణ కార్యక్రమంలో సూపర్వైజర్లు కెవి సుబ్బమ్మ, దేవి బాయ్, రిసోర్స్ పర్సన్స్ వేముల కోటేశ్వరరావు, బి విజయ్ కుమార్ నాయక్, కె మరియయేసు, అంగన్వాడీ కార్యకర్తలు పాల్గొని పలు అంశాలపై అవగాహన పొందారు.

## పశు బీమా పథకాన్ని సద్వినియోగం చేసుకోవాలి

### కోనంగి వెంకటకొండయ్య

**సి.ఎస్.పురం, పెన్ పవర్ ఆగస్టు 12**



పశుపోషకులు ప్రభుత్వం కల్పిస్తున్న పశు బీమా పథకాన్ని సద్వినియోగం చేసుకోవాలని జిల్లా షీప్ సొసైటీ డైరెక్టర్ కోనంగి వెంకట కొండయ్య కోరారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గొర్రెలు, మేకల పెంపకందారులకు ఆర్థిక భరోసా కల్పించేందుకు ఆంధ్రప్రదేశ్ పశుసంవర్ధక శాఖ ఆధ్వర్యంలో ఈ బీమా సౌకర్యాన్ని ప్రభుత్వం అమలు చేస్తుందన్నారు ప్రమాదాలు, ఇతర కారణాలతో జీవాలు అకాల మరణానికి గురైనప్పుడు పశుపోషకులు ఆర్థికంగా నష్టపోకుండా ఎన్డీఏ కూటమి ప్రభుత్వం ఈ నెల మొదటి వారం నుంచి బీమా ప్రీమియంలో 85 శాతం రాయితీ కల్పించిందన్నారు. ఒక సంవత్సరానికి ఒక గొర్రె లేదా మేకకు కేవలం రూ.27 ప్రీమియం చెల్లించి బీమా సౌకర్యాన్ని పొందవచ్చన్నారు. పశుపోషకులు ఈ అవకాశాన్ని వినియోగించుకుని తమ జీవాలకు బీమా చేయించుకోవాలని సూచించారు.

## ముస్లీం యూత్ సొసైటీ ఆధ్వర్యంలో క్రికెట్ టోర్నమెంట్



**ఆర్ సి ఇంచార్జి యర్రగొండపాలెం పెన్ పవర్ ఆగస్ట్ 12**

నియోజకవర్గంలో అన్నిరకాల సామజిక సేవా కార్యక్రమాలు చేపడుతూ రక్త దాతగా పేరురుగడించిన ముస్లీం యూత్ సొసైటీ ఆధ్వర్యంలో ఈ నెల 16నుండి 29వరకు రాష్ట్ర స్థాయి క్రికెట్ టోర్నమెంట్ నిర్వహిస్తున్నట్లు అధ్యక్షులు షేక్ ఇస్మాయిల్ తెలిపారు. ఆయన మాట్లాడుతూ ముస్లీం యూత్ సొసైటీ 10వ వార్షికోత్సవం సందర్భంగా యువతను క్రీడల్లో ప్రోత్సహించేందుకు నియోజకవర్గ కేంద్రంలో రాష్ట్ర స్థాయి క్రికెట్ టోర్నమెంట్ నిర్వహిస్తున్నామని, ఈ కార్యక్రమాన్ని టీడీపీ నియోజకవర్గ ఇంచార్జి గూడూరి ఎరీక్షన్ బాబు ప్రారంభం చేస్తారని అన్నారు. మొదటి బహుమతి 30వేలు, రెండవ బహుమతి 20వేలు, మూడవ బహుమతి 10వేలు, బెస్ట్ బౌలర్, బెస్ట్ కిపర్, బేస్ట్ బ్యాట్సమాన్ బహుమతులు వుంటాయన్నారు. స్థానిక బృందావన గార్డెన్లో ఈ పోటీలు నిర్వహించేందుకు కమిటీ సభ్యులు సన్నాహాలు చేస్తున్నారని, ఆసక్తి గలవారు ముస్లీం యూత్ సొసైటీని సంప్రదించాలని కోరారు. క్రికెట్ టోర్నమెంట్ ఆహ్వాన పత్రికను అధ్యక్షులు షేక్ ఇస్మాయిల్ గూడూరి ఎరీక్షన్ బాబుకు ఆయన నివాసంలో అందించారు. ఈ కార్యక్రమంలోమౌలానా హీదాయతుల్లా, షేక్ సత్తార్, షేక్ చాంద్ బాషా, షేక్ సుభాని తదితరులు పాల్గొన్నారు.

## నేడు తాతిరెడ్డి పల్లె ఫీడర్ పరిధిలోని నాలుగు గ్రామాలకు విద్యుత్ సరఫరా నిలిపివేత

**కొమరోలు పెన్ పవర్ ఆగస్టు 12**



కొమరోలు విద్యుత్ సబ్ స్టేషన్ పరిధిలోని తాతిరెడ్డి పల్లె ఫీడర్ లో గల నాలుగు గ్రామాలకు ఈనెల 13వ తేదీ గురువారం విద్యుత్ సరఫరా నిలిపివేస్తున్నట్లుగా కొమరోలు విద్యుత్ శాఖ ఏఈ శ్రీనివాసులు తెలిపారు. ఆర్డీఎస్ పథకం ద్వారా కొత్త లైన్లు ఏర్పాటు కార్యక్రమంలో భాగంగా నెల 13వ తేదీన తాతిరెడ్డిపల్లి ఫీడర్ పరిధిలోని తాతిరెడ్డిపల్లి, పురుషోత్తమునిపల్లి, సరివి రెడ్డిపల్లి, కే బొంతపల్లి గ్రామాలలో కొత్త లైన్లు ఏర్పాటు చేయు కార్యక్రమం చేపట్టనున్నామని, ఆ కారణంగా సదరు నాలుగు గ్రామాలకు ఈనెల 13వ తేదీ గురువారం ఉదయం 9 గంటల నుంచి సాయంత్రం మూడు గంటల వరకు విద్యుత్ సరఫరాను నిలిపివేయ నున్నట్లుగా ఆయన తెలిపారు. కావున విద్యుత్ వినియోగదారు సహకరించాలని శ్రీనివాసులు విజ్ఞప్తి చేశారు.

# ఇన్-సర్వీస్ ఉపాధ్యాయులకు టెట్ నుంచి పూర్తి మినహాయింపు కల్పించాలి

-అవసరమైతే చట్ట సవరణ చేయాలని కేంద్రాన్ని కోరనున్న ఉపాధ్యాయ సంఘాల ప్రతినిధులు

-వైఎస్ జగన్ చొరవతో కేంద్ర విద్యాశాఖ మంత్రితో నేడు భేటీ

-వైఎస్సార్‌సీపీ ఎంపీలతో కలిసి ఢిల్లీకి ఉపాధ్యాయ ఎమ్మెల్సీలు, సంఘాల నేతలు

**బ్యూరో పెన్ పవర్, ప్రకాశం ఆగస్టు 12:**

రాష్ట్రంలో ఇప్పటికే విధులు నిర్వహిస్తున్న ఇన్-సర్వీస్ ఉపాధ్యాయులకు టీచర్ ఎలిజిబిలిటీ టెస్ట్ (టెట్) నుంచి పూర్తిస్థాయి మినహాయింపు కల్పించాలని ఉపాధ్యాయ సంఘాల ప్రతినిధులు డిమాండ్ చేశారు. ఈ మేరకు ఉపాధ్యాయ ఎమ్మెల్సీలు, వైఎస్సార్ టీచర్స్ అసోసియేషన్ ఏపీ తో పాటు వివిధ ఉపాధ్యాయ సంఘాల ప్రతినిధులు తాడేపల్లిలోని వైఎస్సార్‌సీపీ కేంద్ర కార్యాలయంలో మాజీ ముఖ్యమంత్రి, వైఎస్సార్‌సీపీ అధ్యక్షుడు వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డిని కలిసి వినతిపత్రం అందజేశారు.

ఇప్పటికే ఉపాధ్యాయ వృత్తిలో కొనసాగుతున్న వేలాది మంది ఇన్-సర్వీస్ ఉపాధ్యాయులు పదోన్నతులు, ఇతర సర్వీస్ ప్రయోజనాల కోసం మళ్లీ టెట్ పరీక్ష రాయాల్సిన పరిస్థితి ఏర్పడిందని వారు వైఎస్ జగన్ దృష్టికి తీసుకెళ్లారు. దీర్ఘకాలంగా విద్యాబోధనలో కొనసాగుతున్న ఉపాధ్యాయులకు టెట్ నిబంధన తీవ్ర ఇబ్బందిగా మారిందని తెలిపారు.

**చట్ట సవరణ చేయాలి...**

ఇన్-సర్వీస్ ఉపాధ్యాయులకు టెట్ నుంచి పూర్తిస్థాయి మినహాయింపు కల్పించేలా కేంద్ర ప్రభుత్వం చర్యలు తీసుకోవాలని ప్రతినిధులు కోరారు. ప్రస్తుత నిబంధనల్లో మార్పులు చేయడం ద్వారా మాత్రమే కాకుండా, అవసరమైతే సంబంధిత చట్టాల్లో సవరణలు చేసి సమస్యకు శాశ్వత పరిష్కారం చూపాలని విజ్ఞప్తి చేశారు.

ఉపాధ్యాయ సంఘాల విజ్ఞప్తిపై స్పందించిన వైఎస్ జగన్ ఈ అంశాన్ని కేంద్ర ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లేందుకు చొరవ తీసుకున్నారు. ఇందులో భాగంగా కడప ఎంపీ వైఎస్ అవినాష్‌రెడ్డి ఆధ్వర్యంలో ఆగస్టు 13న కేంద్ర విద్యాశాఖ మంత్రితో ప్రత్యేకంగా సమావేశం ఏర్పాటు చేసినట్లు ప్రతినిధులు తెలిపారు.

**కేంద్ర విద్యాశాఖ మంత్రితో కీలక భేటీ...**

ఈ సమావేశానికి ఉపాధ్యాయ ఎమ్మెల్సీలు, రాష్ట్రస్థాయి ఉపాధ్యాయ సంఘాల నేతలతో కూడిన ప్రతినిధి బృందంతో పాటు వైఎస్సార్‌సీపీ పార్లమెంట్ సభ్యులు హాజరుకానున్నారు. రాష్ట్రంలోని ఇన్-సర్వీస్ ఉపాధ్యాయులు ఎదుర్కొంటున్న టెట్ సమస్య తీవ్రతను కేంద్ర విద్యాశాఖ



మంత్రి దృష్టికి తీసుకెళ్లి, ఉపాధ్యాయులకు పూర్తి మినహాయింపు కల్పించేలా కేంద్రంపై ఒత్తిడి తీసుకురావాలని నిర్ణయించారు. ఢిల్లీ వెళ్లనున్న ఉపాధ్యాయ ఎమ్మెల్సీల్లో ఎంవీ రామచంద్రారెడ్డి, కె. కల్పలత, పి. చంద్రశేఖర్‌రెడ్డి ఉన్నారు. ఉపాధ్యాయ సంఘాల తరపున ఏపీ వైయస్సార్ టిఏ రాష్ట్ర అధ్యక్షుడు కేశవరపు జాలిరెడ్డి, రాష్ట్ర ప్రధాన కార్యదర్శి షేక్ జంషీద్, రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ సి.కె. వెంకటనాథరెడ్డి, రాష్ట్ర గౌరవాధ్యక్షుడు పి. అశోక్‌కుమార్, ఏపీ వైఎస్ఆర్టీఏ కడప జిల్లా అధ్యక్షుడు ఎస్. అమరనాథ్, ఎస్ టియు కడప జిల్లా అధ్యక్షుడు, ఫ్యాప్టో కడప జిల్లా అధ్యక్షుడు ఎన్. సంగమేశ్వర్ తదితరులు పాల్గొననున్నారు.

**సమస్య పరిష్కారానికి సహకారం...**

ఇన్-సర్వీస్ ఉపాధ్యాయుల న్యాయమైన డిమాండ్‌కు కేంద్రంతో చర్చించి పరిష్కారం చూపాలని ప్రతినిధులు వైఎస్ జగన్‌ను కోరారు. సమస్య పరిష్కారానికి వైఎస్సార్‌సీపీ తరఫున అవసరమైన సహకారం అందిస్తామని ఆయన హామీ ఇచ్చినట్లు తెలిపారు. వైఎస్ జగన్, ఎంపీ వైఎస్ అవినాష్‌రెడ్డి చొరవతో కేంద్ర విద్యాశాఖ మంత్రితో జరగనున్న సమావేశం ద్వారా రాష్ట్రంలోని వేలాది మంది ఇన్-సర్వీస్ ఉపాధ్యాయులకు టెట్ సమస్య నుంచి ఉపశమనం లభిస్తుందని ఉపాధ్యాయ సంఘాల ప్రతినిధులు ఆశాభావం వ్యక్తం చేశారు.

# విద్యాభివృద్ధి వైపు దూసుకెళ్తున్న ప్రభుత్వ పాఠశాల

## మొన్న 3 షైనింగ్ స్టార్స్ అవార్డులు నేడు 4 జాతీయ ప్రతిభ ఉపకార వేతన అవార్డులు




**సంతమాగులూరు, పెన్ పవర్, ఆగస్టు 12**

జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల మక్కెనవారిపాలెం నందు 2025 26 సంవత్సరానికి గాను ఎన్ యం యం ఎస్ జాతీయ ఉపకార వేతన పరీక్షకు నలుగురు విద్యార్థులు ఎంపికయ్యారు. గంగుల తరుని, తూపూరి పూజిత, మోటుపల్లి పవిత్ర, మూరబోయిన నవ్య కోమలి వీరికి కేంద్ర ప్రభుత్వం తరఫున ప్రతి సంవత్సరం 12000 రూపాయలు వాళ్ళ అకౌంట్ కి జమ చేయడం జరుగుతుంది. ఈ సందర్భంగా పాఠశాల ప్రధానోపాధ్యాయులు షేక్ ఖాసిం మాట్లాడుతూ ఇది ప్రభుత్వ పాఠశాలలో చదివే విద్యార్థులకు మాత్రమే ఈ ఎ న్ యం యం ఎస్ పరీక్ష రాయడానికి అర్హత ఉంటుందని, ప్రైవేటు పాఠశాలలో చదివే విద్యార్థులకు ఈ అవకాశం లేదనీ అలానే తదుపరి పదవ తరగతి తర్వాత కూడా వీరు గవర్నమెంట్ కాలేజీలోనే ఇంటర్మీడియట్ రెండు సంవత్సరాలు చదవాలని, తొమ్మిది, పది, ఇంటర్ ఫస్ట్ఇయర్, సెకండియర్ ఈననాలుగు సంవత్సరాలకు వీళ్ళకి 12,000 చొప్పున నాలుగు సంవత్సరాలకు 48 వేల రూపాయలు కేంద్ర ప్రభుత్వం వీళ్ళ అకౌంట్లో జమ చేస్తుందనీ ఈ సంవత్సరం 2026 27 సంవత్సరానికి గాను 23 మంది విద్యార్థులతోటి యన్ యం ఎస్ ఎస్ పరీక్షకు సిద్ధం చేస్తున్నానీ ఇందులో సుమారుగా 10 మంది విద్యార్థులు ఎన్ ఎం ఎస్ ఎస్ జాతీయ ప్రతిభ ఉపకార వేతన పథకానికి అర్హులు అవుతారని ఆశిస్తూ వారికి ఉదయం ఎనిమిది గంటల నుంచి తొమ్మిది గంటల దాకా పాఠశాల సమయాల్లో, పాఠశాల ముగిసిన తరువాత కూడా నాలుగు గంటల నుంచి ఐదు గంటల వరకు ప్రత్యేక విద్యాబోధన నిర్వహిస్తున్నాము. ఈ ఎన్ యం యం ఎస్ ను ఒక టార్గెట్ గా పెట్టుకొని ఉపాధ్యాయులు అందరూ బాగా కృషి చేస్తున్నారనీ. కొద్దిరోజుల క్రితం పదవ తరగతిలో అత్యధిక మార్కులు సాధించిన విద్యార్థులకు మూడు షైనింగ్ స్టార్స్ అవార్డులు గెలుచుకొన్న చదరవాడ సాయి ధీరజ్, వెంకటేష్ కుంచాల, మహమ్మద్ రబ్బాని షేక్, ఈ ముగ్గురికి షైనింగ్ స్టార్స్ అవార్డులు కలెక్టర్ చేతుల మీదుగా అందుకొని తదుపరి, 20000 రూపాయల చొప్పున అమౌంటును వారికి అందజేయడం జరిగిందని, ఇప్పుడు ఈ నలుగురు విద్యార్థులు ఎన్ఎంఎంఎస్ సెలెక్ట్ అయ్యారనీ ఈ విధంగా మక్కెనవారిపాలెం ఉన్నత పాఠశాల చదువులో బాగా వృద్ధిలోకి వస్తుందని ఇంకా ప్రైవేటు పాఠశాలలకు వెళ్లే విద్యార్థులు దీన్ని గమనించి మీ విద్యార్థుల్ని పరిసర ప్రాంతాల్లో ప్రైవేటు పాఠశాలలకు పంపించకుండా మక్కెనవారిపాలెం ప్రభుత్వ ఉన్నత పాఠశాలకు పంపించాలని పాఠశాల ప్రధానోపాధ్యాయులు షేక్ ఖాసిం కోరారు. ఈ సందర్భంగా యన్ యం ఎస్ ఎస్ లో ర్యాంకు సాధించిన విద్యార్థులను ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయ బృందం, గ్రామస్తులు, గ్రామ పెద్దలు, విద్యా కమిటీ చైర్మన్ గ్రామ అభివృద్ధి సంఘం సభ్యులందరూ అభినందించినారు.

## గిద్దలూరులో టీడీపీ నాయకులు, కార్యకర్తల సమావేశం

### పార్టీ బలోపేతానికి దిశానిర్దేశం

### ముత్తుముల క్రిష్ణ కిశోర్



**గిద్దలూరు పెన్ పవర్ ఆగస్టు 12**

గిద్దలూరు పట్టణంలోని తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో టీడీపీ నాయకులు ముత్తుముల క్రిష్ణ కిశోర్ రెడ్డి, పట్టణ అధ్యక్షులు షెహన్ షా వలి ఆధ్వర్యంలో గిద్దలూరు పట్టణ తెలుగుదేశం పార్టీ నాయకులు, కార్యకర్తల సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో పార్టీ " కూటమి ప్రభుత్వం – సంక్షేమ విజయాలు " 2 సంవత్సరాల పాలన గురించి ప్రతి ఇంటికి వెళ్లి కరపత్రాలు అందించాలని, పార్టీ కార్యక్రమాలు, భవిష్యత్ కార్యాచరణపై నాయకులు కార్యకర్తలతో చర్చించారు. పార్టీని పట్టణంలో బలోపేతం చేసేందుకు ప్రతి ఒక్కరూ సమన్వయంతో కలిసి కట్టుగా పనిచేయాలని నాయకులకు క్రిష్ణ కిశోర్ రెడ్డి సూచించారు. ఈ కార్యక్రమంలో గిద్దలూరు పట్టణ టీడీపీ అధ్యక్షులు సయ్యద్ షాహన్ షా వలి, కౌన్సిలర్ లు, వార్డు ఇంచార్జ్‌లు, టీడీపీ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## వర్షపాతాన్ని బట్టి పంటలు సాగు చేసుకోవాలి

### ఎల్ నినో పరిస్థితిపై రైతులకు దర్శి కృషి విజ్ఞాన కేంద్రం శాస్త్రవేత్తల బృందం సూచనలు





**అర్ధవీడు, పెన్ పవర్, ఆగష్టు 12**

అర్ధవీడు మండలంలోని కాకర్ల, నాగులవరం గ్రామాల్లో వ్యవసాయ శాఖ ఆధ్వర్యంలో శాస్త్రవేత్తల బృందం రైతులతో ఎల్ నినో పరిస్థితుల మీద సాగులో పాటించవలసిన మెలకువలను జాగ్రత్తలను గురించి బుధవారం అవగాహన సదస్సు నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో మండల వ్యవసాయ అధికారి సజ్జా మనోహర్, దర్శి కృషి విజ్ఞాన కేంద్రం పరిశోధనా సంస్థ శాస్త్రవేత్త డాక్టర్ వరప్రసాద్ మరియు రమేష్ పాల్గొని రైతులకు పలు సూచనలు ఇచ్చారు. పంటలు సాగు చేసే రైతులు వర్షపాతాన్ని బట్టి పంటలు సాగు చేసుకోవాలని రైతులకు తెలియజేశారు. వర్షం నమోదు కాకపోతే తక్కువ కాల పరిమితి కలిగిన పప్పు ధాన్యాల పంటలైన మినుములు పెసర, బొబ్బర్లు సాగు చేసుకోవాలని తెలిపారు. ప్రతి గ్రామంలోనూ నీటి సంరక్షణ చేసుకోవాలని ఉన్న నీటిని సద్వినియోగ పరచుకోవాలని తెలియ జేశారు. రైతులు వరి పంటకు ప్రత్యామ్నాయంగా పప్పు ధాన్యాలు లేదా ఆరుతడి పంటలను సాగు చేసుకోవాలని తెలియజేశారు. ప్రస్తుతం పొలంలో సాగు చేసిన పంటల్లో బెట్ట పరిస్థితులు కనిపించినట్లయితే నివారించేందుకు 2 శాతం యూరియా ద్రావణం ను పిచికారి చేసుకోవాలని సూచించారు. అలాగే పత్తి పంటను పరిశీలించి తగు సలహాలు సూచనలు మరియు సస్యరక్షణ చర్యలను గురించి వివరించడం జరిగింది. ఈ కార్యక్రమంలో రైతు సేవా కేంద్ర సిబ్బంది ఉమర్ , బాల వెంకటేశ్వర్లు మరియు రైతులు పాల్గొన్నారు.

## రాష్ట్రస్థాయి పోటీలకు ఎంపికైన అర్ధవీడు ప్రభుత్వ జూనియర్ కళాశాల విద్యార్థులు

**అర్ధవీడు, పెన్ పవర్, ఆగష్టు 12**

ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం నిర్వహిస్తున్న అమరావతి ఛాంపియన్ షిప్ లో భాగంగా, అర్ధవీడు ప్రభుత్వ జూనియర్ కళాశాల విద్యార్థులు రాష్ట్రస్థాయి పోటీలకు ఎంపిక అవ్వడం జరిగింది, జిల్లా స్థాయి క్రీడల్లో భాగంగా, ఒంగోలు లోని డాక్టర్ పి ఆనంద్ స్టేడియం( మినీ స్టేడియం) లో జరిగినటువంటి క్రీడా పోటీలలో అండర్ 17 బాలుర కబడ్డీ పోటీల విభాగంలో కళాశాల విద్యార్థులు పి హరికృష్ణ, వి రంగనాయకులు, మరియు వాలీబాల్ అండర్ 17 బాలుర విభాగంలో షేక్ సత్తార్, డి అభిషేక్ ప్రతిభ కనబరిచారు. అదే గ్రామానికి చెందిన షేక్ రహీం అండర్ 23 వాలీబాల్ విభాగంలో రాష్ట్రస్థాయి పోటీలకి ఎంపిక అవ్వడం జరిగింది. ఈ క్రీడల్లో ప్రతిభ కనబరిచిన విద్యార్థులను రాష్ట్రస్థాయి లో జరిగే అమరావతి ఛాంపియన్ షిప్ పోటీల్లో పాల్గొంటారని కళాశాల ప్రిన్సిపాల్ షేక్ నాజర్ బాబు బుధవారం తెలియజేశారు. మరెన్నో విజయాలు సాధించాలని ఇంతటి ప్రతిభ కనబరిచిన కళాశాల విద్యార్థులను ప్రిన్సిపాల్ షేక్ నాజర్ బాబు మరియు అధ్యాపక మరియు అధ్యాపకేతర సిబ్బంది, అర్ధవీడు గ్రామ ప్రజలు అభినందించారు.



## క్రైస్తవ భూముల్లో అక్రమ నిర్మాణాలను ఆక్రమణలను అరికట్టాలి




**దొనకొండ ఆగస్టు 12 పెన్ పవర్**

మండల కేంద్రంలో ఏబీ ఎం చర్చి దొనకొండ ఫీల్డ్ నందు గల బాప్టిస్ట్ క్రైస్తవ ఆస్తులను అక్రమ ఆక్రమణ ల నుండి రక్షించుటకు స్థానిక చర్చి ఆధ్వర్యంలో రిలే నిరాహార దీక్ష రెండవ రోజునకు చేరినది. ఈ క్రైస్తవ ఆస్తులు పేద ప్రజలకు స్కూల్స్, హాస్పిటల్స్, మరియు హాస్టల్స్ నిర్మించి సమాజంలో ఉచిత సేవకొరకు ఉపయోగించుటకు మిషనరీస్ ఏర్పాటు గావించారు.కానీ ఈనాడు ఈ ఆస్తులు ఆక్రమణకు యధేచ్ఛగా గురివుతున్నాయి ముఖ్య మంత్రి దృష్టికి మరియు కలెక్టర్ దృష్టికి మరియు ప్రభుత్వ అధికారుల దృష్టికి రావాలని మరియు ఈ ఆస్తులను రక్షించుటకు తమ సహాయం అందించ గలరని తమ యొక్క దృష్టి కి రావలెనని ఈ మా శాంతి యుత దీక్ష ఉద్దేశ్యం మద్రాసు హై కోర్ట్ వారు సి ఎస్ నెంబర్ 124/1994 తీర్పు నందు పి ఏ బి సి మరియు ఏబిఎఫ్ఎంఎస్ వారి ఎస్ఏఎల్ఈ డిఈఈడిఎస్ ఏవి చెల్లవని తెలిపి యున్నారు. ఈ బాప్టిస్ట్ చర్చి ప్రాపర్టీస్ తిరిగి పొంది పూర్వ వైభవాన్ని పొందడమే లక్ష్యంగా ఈ దీక్ష కొనసాగుతుంది ఈ కార్యక్రమంలో నూనె సుదీర్ గుంటు జాకబ్ కే ఐజాక్ డయాన్ మల్లెల ఆనంద్ కుమార్ కే మోహన్ రావు ఉప్పలపాటి కిషోర్ ఎం సంతోష్ ఎం కొండయ్య ఎన్ జాన్ వై నాగరాజు కే మదన్ ఎనుబరీ అబెడ్నేగో ఎం కొండయ్య తదితరులు పాల్గొన్నారు.

## నేడు కొమరోలు పట్టణంలో విద్యుత్ సరఫరా నిలిపివేత

**కొన్ని వీధులకు ఉదయం 9 గంటల నుంచి మధ్యాహ్నం రెండు గంటల వరకు,**

**మరికొన్ని వీధులకు మధ్యాహ్నం రెండు గంటల నుంచి సాయంత్రం ఐదు గంటల వరకు విద్యుత్ సరఫరా నిలిపివేత**



**కొమరోలు పెన్ పవర్ ఆగస్టు 12.**

కొమరోలు పట్టణంలోని వీధులకు ఈ నెల 13వ తేదీ గురువారం రెండు విడతలుగా విద్యుత్ సరఫరాను నిలిపివేయనున్నట్లుగా కొమరోలు విద్యుత్ శాఖ ఏఈ ఎం శ్రీనివాసులు తెలిపారు. కొమరోలు పట్టణంలో గల పురాతన ఇనుప స్తంభాలు తొలగించి కొత్త సిమెంట్ స్తంభాలు ఏర్పాటు చేసే కార్యక్రమం తో పాటు చెట్ల కొమ్మలను తొలగించే కార్యక్రమం చురుకుగా సాగుతున్నదని ఆయన తెలిపారు.ఈనెల 13వ తేదీ గురువారం కూడా కొత్త స్తంభాల ఏర్పాటు కార్యక్రమాలు నిర్వహించనున్నామని ఆయన చెప్పారు. ఆ కారణంగా కొమరోలు పట్టణంలోని అమ్మవారి శాల వీధి,డ్రీమ్ రెస్టారెంట్, వైయస్సార్ కాలనీ, వెంకటేశ్వర మీసేవ ఆఫీస్, వీధి రజక కాలనీ, బ్రహ్మంగారిమఠం బజార్, యూనియన్ బ్యాంక్ వీధి, రాజు గారి కోట వీధి, టపా బావి వీధులకు ఈనెల 13వ తేదీ గురువారం ఉదయం తొమ్మిది గంటల నుంచి మధ్యాహ్నం రెండు గంటల వరకు విద్యుత్ సరఫరాను నిలిపివేస్తామని ఆయన తెలిపారు . ఇక తాసిల్దార్ ఆఫీస్ రోడ్డు,పెద్ద చర్చి వద్ద నుండి పోస్ట్ ఆఫీస్ వరకు, చెక్ పోస్ట్ ఏరియా, పురుషోత్తమును పల్లె రోడ్డు, సినిమా హాలు వెనుక వీధులు,ఆంధ్రప్రదేశ్ గ్రామీణ బ్యాంకు వీధి, ఇస్లాంపేట, స్టేట్ బ్యాంక్ బజారు, పాత పట్టణం,పాతాళగడ్డ వీధి, బండి వెంకటసుబ్బయ్య బజారు లకు మధ్యాహ్నం రెండు గంటల నుంచి సాయంత్రం 5 గంటల వరకు విద్యుత్ సరఫరాను నిలిపివేయవలసి వస్తున్నదని ఆయన పేర్కొన్నారు. కావున కొమరోలు పట్టణంలోని విద్యుత్ వినియోగదారులు ప్రత్యామ్నాయ ఏర్పాట్లు చేసుకొని విద్యుత్ శాఖ సహకరించాలని విద్యుత్ శాఖ ఏఈ శ్రీనివాసులు కోరారు.

## పేదల సంక్షేమమే కూటమి ప్రభుత్వ ధ్యేయం: గంటా నూకరాజు

**భీమిలి, పెన్ పవర్, ఆగస్టు 12**

పేదల కళ్ళల్లో ఆనందమే లక్ష్యంగా బడుగు బలహీన వర్గాల అభ్యున్నతికి కూటమి ప్రభుత్వం కృషి చేస్తుందని టీడీపీ రాష్ట్ర మాజీ కార్యదర్శి గంటా నూకరాజుఅన్నారు. భీమిలి 3వార్డు ఎగువపేట లో జరుగుతున్న ఇంటింటికి తెలుగుదేశంకార్యక్రమంలో ఆయన పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన రెండేళ్లలో ఎన్నికల హామీలతో పాటు అనేక సంక్షేమ పథకాలు అమలు చేసిందని ఎన్టీఆర్ ఫించన్లు, తల్లికి వందనం, దీపం పథకం ద్వారా 3 ఉచిత గ్యాస్ సిలిండర్లు, స్త్రీ శక్తి ద్వారా బస్సుల్లో ఉచిత ప్రయాణం, మత్స్యకారులకు 20 వేలుఆటో డ్రైవర్లకు 15 వేలు అన్న క్యాంటీన్ల ద్వారా రూ.5కే భోజనం, అన్నదాత సుఖీభవ ద్వారా రూ.20 వేలు వంటి పథకాలను అమలు చేస్తున్న పథకాలను ప్రజలకు వివరించారు. ప్రభుత్వం ఏడాదికి పేదల సంక్షేమం కోసం రూ.89,000 కోట్లు ఖర్చు చేస్తున్న ఏకైక ప్రభుత్వం కూటమి ప్రభుత్వమని అన్నారు.



# విజయవంతంగా సాగిన మండల పార్టీ సమావేశం

## మండల అభివృద్ధిపై సాగిన చర్చ

**గుడ్లూరు, పెన్ పవర్, ఆగస్టు 12**

మండల కేంద్రమైన గుడ్లూరులో తెలుగుదేశం పార్టీ కార్యాలయం వద్ద మండల పార్టీ సమావేశం ఎంతో ఉత్సాహంగా, విజయవంతంగా బుధవారం జరిగినది. తెలుగుదేశం పార్టీ జాతీయ అధ్యక్షులు, రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ఆదేశానుసారం, రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ నారా లోకేష్ ఆదేశాల మేరకు, రాష్ట్ర తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు పల్లా శ్రీనివాసరావు సూచనలతో, కందుకూరు ఎమ్మెల్యే ఇంటూరి నాగేశ్వరరావు ఆధ్వర్యంలో, గుడ్లూరు మండల పార్టీ అధ్యక్షులు జనిగర్ల నాగరాజు అధ్యక్షతన సమావేశం జరిగినదని నాయకులు తెలిపారు. మండల పార్టీ సమావేశంలో మండలంలోని అన్నీ గ్రామాల నాయకులు తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా వారు మండలంలోని అన్నీ పంచాయతీల అభివృద్ధికి తీసుకొనవాల్సిన చర్యల గురించి వివరించారు. అదే విధంగా సమస్యలను కూడా అడిగి తెలుసుకొని వాటి పరిష్కార మార్గాలపై చర్చించారు. మండల అభివృద్ధి పై



ప్రతి ఒక్కరూ తమ వంతు సహాయ సహకారాలు అందించాలని, క్షేత్రస్థాయిలోకి వెళ్లి ప్రజా సమస్యలను తెలుసుకొని, కూటమి ప్రభుత్వ అభివృద్ధి సంక్షేమ పథకాలను ఇంటింటికి వివరించాలని నాయకులు అన్నారు. ఈ కార్యక్రమంలో క్లస్టర్ ఇంచార్జీలు ఉమ్మనేని సుబ్బారావు, చిత్తారి మల్లికార్జున, యూనిట్ ఇన్చార్జీలు పువ్వాడి వేణుగోపాల్,



మేకపోతుల రాఘవులు గద్దగుంట రామకృష్ణ పోలుగంగు కృష్ణ, నరాల మాలకొండ రెడ్డి, తిరుపతి వెంకయ్య, చిత్తరి శ్రీనివాసులు, మరియు గుడ్లూరు గ్రామ పార్టీ అధ్యక్షులు ఉన్న వెంకటేశ్వర్లు, దామా వెంకటేశ్వర్లు, రావూరి వేణుగోపాల్, కాపులూరి మాల్యాద్రి, చుండూరి ప్రసాద్, చెన్నారెడ్డి మహేష్, జొన్నలగడ్డ రమణమ్మ, గద్దగుంట శ్రీనివాసులు, తాటిపర్తి రామకృష్ణ, మేకల మాల్యాద్రి, దీవి శేషమ్మ, అమర మాల్యాద్రి, సింగమనేని పద్మ, ఉమ్మడిపోలు హరిబాబు మరియు నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# హక్కులతో పాటు బాధ్యతలను తెలుసుకోవాలి

**– జిల్లా ప్రధాన న్యాయమూర్తి ఏ సత్యానంద్**

**– అంతర్జాతీయ యువజన దినోత్సవం సందర్భంగా న్యాయ విజ్ఞాన సదస్సు**



**క్రైమ్ రిపోర్టర్ పెన్ పవర్, ఒంగోలు ఆగస్టు 12**

యువత దేశ భవిష్యత్తుకు వెన్నెముక వంటివారని, విద్యార్థి దశ నుంచే చట్టాలపై అవగాహన కలిగి, తమ హక్కులతో పాటు బాధ్యతలను కూడా తెలుసుకోవాలని జిల్లా ప్రధాన న్యాయమూర్తి, జిల్లా న్యాయ సేవాధికార సంస్థ చైర్మన్ ఏ. సత్యానంద్ సూచించారు. బుధవారం ఒంగోలు పట్టణంలోని పి.వి.ఆర్. బాయ్స్ హైస్కూల్ నందు ఏపీ రాష్ట్ర న్యాయ సేవాధికార సంస్థ వారి క్యాలెండర్ ఆఫ్ యాక్టివిటీస్‌లో భాగంగా అంతర్జాతీయ యువజన దినోత్సవాన్ని పురస్కరించుకొని, పర్యావరణ పరిరక్షణపై అవగాహన న్యాయ విజ్ఞాన సదస్సు నిర్వహించారు. అదనపు సీనియర్ సివిల్ జడ్జి, జిల్లా న్యాయ సేవాధికార సంస్థ తాత్కాలిక కార్యదర్శి సిహెచ్.వి. రామకృష్ణ మాట్లాడుతూ, ప్రతి ఒక్కరికీ న్యాయం అందుబాటులో ఉండేలా న్యాయ సేవాధికార సంస్థ అందిస్తున్న ఉచిత న్యాయ సేవల గురించి విద్యార్థులకు వివరించారు. బాలల హక్కులు, మహిళల రక్షణ, సైబర్ నేరాలు, మాదకద్రవ్యాల దుష్ప్రభావాలు తదితర అంశాలపై విద్యార్థులు అవగాహన కలిగి ఉండాలని సూచించారు. మండల విద్యాశాఖ అధికారి టి. కిషోర్ బాబు మాట్లాడుతూ, విద్యార్థులు విద్యతో పాటు సామాజిక బాధ్యతను కూడా పెంపొందించుకోవాలని, పర్యావరణ పరిరక్షణలో ప్రతి ఒక్కరూ భాగస్వాములు కావాలని అన్నారు. పాఠశాల ప్రధానోపాధ్యాయులు డి. రాధిక మాట్లాడుతూ, విద్యార్థులకు న్యాయపరమైన అంశాలపై అవగాహన కల్పించేందుకు న్యాయ విజ్ఞాన సదస్సులు ఎంతో ఉపయోగకరంగా ఉంటాయని పేర్కొన్నారు. ఈ సందర్భంగా పర్యావరణ పరిరక్షణలో భాగంగా పాఠశాల ప్రాంగణంలో మొక్కలు నాటే కార్యక్రమం నిర్వహించారు. జిల్లా ప్రధాన న్యాయమూర్తి ఇతర అధికారులు, పాఠశాల సిబ్బంది, విద్యార్థులు మొక్కలు నాటి వాటి సంరక్షణ బాధ్యతను తీసుకోవాలని సూచించారు. పర్యావరణాన్ని పరిరక్షించడం ప్రతి ఒక్కరి బాధ్యత అని, మొక్కలను నాటడమే కాకుండా వాటిని సంరక్షించి పెంచడం ద్వారా భవిష్యత్ తరాలకు ఆరోగ్యకరమైన వాతావరణాన్ని అందించవచ్చని ఈ సందర్భంగా అధికారులు విద్యార్థులకు తెలిపారు. కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు, విద్యార్థులు, ఇతర సిబ్బంది పాల్గొన్నారు.

## 2వ రోజు రిమోట్ లెర్నింగ్ మెసేజ్ పై అవగాహన



**గుడ్లూరు, పెన్ పవర్, ఆగస్టు 12**

మండలంలోని అంగన్వాడీ కార్యకర్తలకు జ్ఞానజ్యోతి శిక్షణా కార్యక్రమంలో రెండవ రోజు టీ.ఎల్.ఎం మరియు ఆర్ఎల్ఎం(రిమోట్ లెర్నింగ్ మెసేజ్) గురించి బుధవారం వివరించారు. ఈ శిక్షణా కార్యక్రమాన్ని డిఆర్పిలు ఏ.విజయ్ కుమార్, టీ.చంద్రశేఖర్, సూపర్వైజర్ కే.కామేశ్వరి నిర్వహించారు. కోవిడ్ 19 కారణంగా అంగన్వాడీ విద్యా కార్యక్రమాలకు అంతరాయం ఏర్పడింది. ఈ అంతరాయన్ని తగ్గించి పిల్లలందరికి విద్యను అందించేవిధంగా ఐసీడీఎస్ తల్లులకు వాట్సఅప్ మెసేజ్ల ద్వారా రోజు వారి ఇంటి కృత్యాలును చేరవేయటం ప్రతి అంగన్వాడీ కేంద్రంలో జరిగిందని, ఆ మెసేజ్లు ద్వారా తల్లిదండ్రులు, పిల్లలతో ఇంటి దగ్గరనే కృత్యాలు చేయించటానికి వీలుగా ఉండేదని, ఇంకా ఈ కృత్యాలను బలోపేతం చేయడానికి అంగన్వాడీ కార్యకర్తలకు శిక్షణ ఇవ్వడం జరుగుతూ ఉంది. ప్రతి అంగన్వాడీ కేంద్రంలో ఈసీసీ అమలను ఏకీకృతం చేయడం అంగన్వాడీ కార్యకర్తలకు నిరంతరము మార్గదర్శక సహకారం అందజేయడం జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమానికి ఈ ముఖ్య అతిథులుగా జడ్పీహెచ్ స్కూల్ హెచ్ఎం పి. రామ్మోహన్, ఎంఈఓ బి.హరి రామ్, కె ఆర్ పి పి.వాణి హాజరైనారు.

# ఎరువుల దుకాణాల్లో వ్యవసాయాధికారి తనిఖీలు

**-రూ.1.60 లక్షల విలువైన ఎరువుల అమ్మకాలపై నిలిపివేత నోటీసులు**

**-అధిక ధరలకు విక్రయిస్తే కఠిన చర్యలు తప్పవు -మండల వ్యవసాయాధికారి అబ్దుల్ రహీం**

**కందుకూరు పెన్ పవర్, ఆగస్టు 12**

కందుకూరు పట్టణంలోని ఎరువుల దుకాణాలను మండల వ్యవసాయాధికారి అబ్దుల్ రహీం బుధవారం తనిఖీ చేశారు. ఎరువుల విక్రయాలు, నిల్వలు, సంబంధిత రికార్డులను పరిశీలించారు. సరైన దస్త్రాలు, రికార్డులు సక్రమంగా నిర్వహించకపోవడాన్ని గుర్తించిన అధికారులు సుమారు రూ.1.60 లక్షల విలువైన ఎరువుల అమ్మకాలను నిలిపివేయాలని సంబంధిత దుకాణదారులకు నోటీసులు జారీ చేశారు.రైతులకు అవసరమైన ఎరువులను నిబంధనల ప్రకారం విక్రయించాలని వ్యవసాయాధికారి సూచించారు. ప్రభుత్వం నిర్ణయించిన ధరల కంటే అధిక ధరలకు ఎరువులను విక్రయించినా, లేదా రైతులకు అవసరం లేని ఇతర ఎరువులను బలవంతంగా అంటగట్టినా చట్టప్రకారం కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు.

**రైతులకు ఇబ్బందులు కలిగిస్తే చర్యలు..**

ఎరువుల విక్రయాల్లో పారదర్శకత పాటించాలని, స్టాక్ వివరాలు, విక్రయ రికార్డులు, ధరల వివరాలను సక్రమంగా నమోదు చేయాలని అబ్దుల్ రహీం సూచించారు. రైతులకు ఎరువుల కొరత, అధిక ధరలు లేదా బలవంతపు విక్రయాల రూపంలో ఎలాంటి ఇబ్బందులు కలగకుండా అధికారులు నిరంతరం పర్యవేక్షిస్తారని తెలిపారు.గతంలో యూరియాను నిర్ణయించిన ధరల కంటే అధిక ధరలకు విక్రయించినట్లు గుర్తించిన ఎరువుల డీలర్లపై చర్యలు తీసుకుని వారి లైసెన్సులను సస్పెండ్ చేసినట్లు వ్యవసాయాధికారి వెల్లడించారు.రైతుల ప్రయోజనాలను దృష్టిలో ఉంచుకుని ఎరువుల డీలర్లు నిబంధనలకు అనుగుణంగా



వ్యవహరించాలని, ఉల్లంఘనలు పునరావృతమైతే మరింత కఠిన చర్యలు తప్పవని ఆయన స్పష్టం చేశారు.

# వైద్యులకు సెలవులు రద్దు

**డిప్యూటేషన్ మీద 40 మంది వైద్యులు కేటాయింపు - జి జి హెచ్ సూపరింటెండెంట్ డా ఎస్ మాణిక్య రావు**

**క్రైమ్ రిపోర్టర్ పెన్ పవర్, ఒంగోలు ఆగస్టు 12**

జూనియర్ డాక్టర్ల సమ్మె నేపథ్యంలో పేషంట్లకు ఎటువంటి ఇబ్బంది కలగకుండా అన్ని రకాల చర్యలు తీసుకున్నట్టు జి జి హెచ్ సూపరెంటెండెంట్ డా ఎస్ మాణిక్య రావు తెలిపారు. వైద్యులకు సెలవులు రద్దు చెయ్యడమే కాకుండా, సెలవులో ఉన్న వారిని వెనక్కి పిలిపించడం జరిగింది అని జి జి హెచ్ సూపరెంటెండెంట్ డా ఎస్ మాణిక్య రావు తెలిపారు. డిఎంహెచ్ఓ, డిసిహెచ్, ప్రభుత్వ వైద్య కళాశాల నుంచి దాదాపు 40 మంది స్పెషలిస్ట్, వైద్యులను డిప్యూటేషన్ మీద కేటాయించడం జరిగిందని తెలిపారు. వీరి సేవలను అత్యవసర విభాగాల్లో వినియోగించుకుంటామన్నారు. సీనియర్



రెసిడెంట్స్ , విదేశాల్లో చదివి హౌస్ సర్జన్ చేస్తున్న వారికి ఆంధ్ర ప్రదేశ్ వైద్య శాఖ నిబంధనల ప్రకారం సమ్మె లో పాల్గొనే వెసులుబాటు ఉండదు, కావున వీరి సేవలు పూర్తి స్థాయిలో వినియోగించుకుంటున్నామని తెలిపారు. ప్రైవేట్ నర్సింగ్ స్కూల్స్ నుంచి దాదాపు 200 నర్సింగ్ సూట్డెంట్స్ ను సేవలు వినియోగించుకునేందుకు యాజమాన్యాలు అంగీకరించాయని తెలిపారు. అత్యవసర, ఇన్ పేషెంట్, అవుట్ పేషెంట్ సేవలు ఎటువంటి అంతరాయం లేదన్నారు. ఆసుపత్రి లో వైద్య సేవలు ఎప్పటిలాగే కొనసాగుతున్నాయని తెలిపారు. సమ్మె ప్రారంభం రోజు 11వ తేదీ మంగళవారం ఆసుపత్రి లో 1840 మంది సేవలు పొందారన్నారు.

## మండల స్థాయి టిడిపి విస్తృతస్థాయి సమావేశం





**పొన్నలూరు పెన్ పవర్ ఆగస్టు 12**

స్థానిక మండల టిడిపి కార్యాలయ సమీపంలో బుధవారం టిడిపి అధ్యక్షుడు అనుమోలు సాంబశివరావు ఆధ్వర్యంలో విస్తృతస్థాయి సమావేశం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో కొండపి నియోజకవర్గం పరిశీలకు రాలు డాక్టర్ పి చందన స్రవంతి మాట్లాడుతూ ఇంటింటికి టిడిపి కార్యక్రమంలో భాగంగా ప్రతి ఒక్కరు వారి సమస్యలు తెలుసుకొని వారి సమస్యలు పరిష్కరించాలని తెలిపారు. ఓటరు సంబంధించి నోటీసులు వచ్చిన వారిని సమస్య ఏమిటో తెలుసుకొని వివరాలను పంపించాలని సూచించారు. ఇంటింటికి వెళ్లి ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలు తెలియజేయాలని అన్నారు. ఈ కార్యక్రమంలో మండల టిడిపి నాయకులు కర్ణ కోటిరెడ్డి, మండవ ప్రసాద్, గుమ్మళ్ల వెంకట్రావు, పిల్లి వెంకట నారాయణ రెడ్డి, మండవ మురళి మోహన్, మన్నెం రమణయ్య, ఘట్టమనేని సుబ్బారావు,అనుమోలు రాజా రమేష్, ఉన్నం శ్రీనివాసరావు, జి రమణారెడ్డి, డి మధుబాబు, దాసరి కృష్ణారావు, మన్నెం మల్లికార్జునరావు, పల్లపోతు రమేష్ బాబు, చల్లా శ్రీనివాసరావు, టీ చిన్నప నాయుడు, యర్రా నరేంద్ర, పి రమణయ్య, మాదాల ప్రసాదు, పల్లపోతు వెంకట్రావు తదితరులు పాల్గొన్నారు.

# విజయవంతంగా రెండవ రోజు జ్ఞానజ్యోతి ట్రైనింగ్

## విద్యా బోధనలో మెలుకువలు తెలిపిన ఎంఈఓ కోటేశ్వరావు





**సంతమాగులూరు, పెన్ పవర్, ఆగస్టు 12**

సిడిపిఓ ఏం సుధా ఆధ్వర్యంలో రెండవ రోజు జ్ఞాన జ్యోతి ట్రైనింగ్ కార్యక్రమం విజయవంతంగా జరిగింది. టీచర్స్ కు సీడీపీఓ ఏం సుధా టి.ఎల్.ఎమ్ తయారు చేయడానికి తగిన సామాగ్రిని అందించారు. ఈ కార్యక్రమంలో భాగంగా ఎంఈఓ కోటేశ్వరరావు అంగన్వాడీ టీచర్స్ పిల్లలకి ఏ విధంగా బోధన చేస్తే పిల్లలు నేర్చుకుంటారో విద్య బోధనలోని మెలుకువలు తెలిపి, వారికి అర్థం అయ్యేలా ప్రయోగాత్మకంగా విద్యా బోధన చేయాలని ఆయన పరిపూర్ణంగా వివరించారు. ఈ సందర్భంగా సిడిపిఓ సుధా మాట్లాడుతూ ఆర్ఎల్ఎం గురించి ఎం సుష్మా అంగన్వాడి టీచర్స్ కి వివరించారు. ఎస్ జిటి టీచర్స్ దీవి కోటేశ్వరరావు ఇంగ్లీష్ భాష పై అవగాహన కల్పించారు.

వీరాంజనేయులు పాఠశాల సంసిద్ధత అంటే ఏమిటి వాటికి పిల్లలు ఏ విధంగా సంసిద్ధులను చేయాలి అనే విషయాలను వివరించారు. అలాగే నాగ సుబ్బారావు టిఎల్ఎం తీసుకుని వచ్చి వాటి ఉపయోగాలు వివరంగా టీచర్స్ కి ప్రయోగం చేసి చూపించారు. వాటి ద్వారా పిల్లలకు నాణ్యమైన విద్యా బోధన అందించవచ్చని వివరించారు. సూపర్వైజర్ ప్రమీల అంగన్వాడి ప్లానింగ్ అండ్ ఆర్గనైజేషన్ గురించి వివరించారు. ఈ కార్యక్రమంలో మండలంలోని 70 మంది అంగన్వాడీ టీచర్స్ పాల్గొన్నారు.

# అంతర్జాతీయ యువజన దినోత్సవం సందర్భంగా ఎయిడ్స్ పై అవగాహన




**ఉమ్మడి చిత్తూరు జిల్లా, పెన్ పవర్ ఆగస్టు 12**

ఆంధ్రప్రదేశ్ ఎయిడ్స్ కంట్రోల్ సొసైటీ ప్రాజెక్టు డైరెక్టర్ ఆదేశాల మేరకు జిల్లా వైద్య, ఆరోగ్య శాఖ మరియు అన్నమయ్య జిల్లా ఎయిడ్స్ నియంత్రణ వారి సూచనల మేరకు ప్రాథమిక ఆరోగ్య కేంద్రం గుర్రం కొండ హాస్పిటల్, కృషి సంస్థ గుర్రం కొండ ఆధ్వర్యం లో అంతర్జాతీయ యువజన దినోత్సవ సందర్భంగా ఐ. ఈ.సి (ఇంటెన్షఫెడ్ ఐ ఈ సి క్యాంపెన్ ) డాక్టర్ చైతన్య కుమార్ ఆగష్టు 12 నుండి అక్టోబర్ 12 వరకు రెండు నెలలు ప్రోగ్రాం హెచ్. ఐ.వి /ఎయిడ్స్ పైన పూర్తి అవగాహన ప్రజల్లో కల్పించాలన్నారు.ఈ కార్యక్రమం లో భాగంగా ప్రజల్లో విరివిగా హెచ్.ఐ.వి/ఎయిడ్స్ పై అవగాహన హెచ్. ఐ.వి ఎలా వస్తుంది, ఎలా రాదు రాకుండా ఎలా జాగ్రత్త పడాలి, ముక్యంగా యూత్ ని ఉద్దేశించి డ్రగ్ కీ ఇతర చెడు అలవాట్లకు దూరంగా ఉండాలని చెప్పాలని, హెచ్. ఐ.వి పై పూర్తి అవగాహనా చాలా అవసరమని ఒకవేళ ఎచ్ ఐ వి వచ్చిన ఎక్కడ వైద్యం ఉంటుందని తెలపాలని అన్ని గవర్నమెంట్ హాస్పిటల్ లో ఎచ్ ఐ వి కి ఉచిత సేవలు ఉన్నాయని అలాగే టోల్ ఫ్రీ నెంబర్ -1097,యాక్ట్ -2017 గురించి విషయాలు తెలపడం జరిగింది అలాగే ఐ. ఈ. సీ స్టాల్ ఏర్పాటు చేసి కరపత్రాలు ప్రజలకు డిస్ట్రిబ్యూషన్ చేయడం జరిగింది ఈ కార్యక్రమం లో డా:చైతన్య కుమార్, డా:ఆయాషా, సి హెచ్ ఓ సీతారామయ్య, పిహెచ్సి సిబ్బంది, కృషి సంస్థ ప్రాజెక్ట్ ఏ ఎన్ ఎమ్ చంద్ర నాగమ్మ,ఓ ఆర్ డబ్ల్యూ నాగరాని మరియు తదితరులు పాల్గొన్నారు.

# అంజద్ భాషాను కలిసిన వైసిపి నేత సయ్యద్ గౌస్ మోహిద్దీన్



**మార్కాపురం పెన్ పవర్ ఆగస్టు 12**

మాజీ ఉప ముఖ్యమంత్రి అంజద్ భాషాను వైసిపి మైనారిటీ రాష్ట్ర అధికార ప్రతినిధి సయ్యద్ గౌస్ మోహిద్దీన్ మర్యాదపూర్వకంగా కలిశారు.అంజద్ భాషా కార్యాలయంలో జరిగిన ఈ భేటీలో సయ్యద్ గౌస్ మోహిద్దీన్ శాలువాతో ఘనంగా సన్మానించి జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు.ఈ సందర్భంగా సయ్యద్ గౌస్ మోహిద్దీన్ మాట్లాడుతూ, వైసిపి అధినేత, మాజీ ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డిపై కూటమి ప్రభుత్వం చేస్తున్న దుశ్చర్యలను ఖండిస్తూ, కూటమి నాయకుల ఆరోపణలను ధైర్యంగా తిప్పికొడుతున్న గొప్ప నాయకుడు అంజద్ భాషా అని కొనియాడారు. అన్ని వర్గాల ప్రజల సంక్షేమం కోసం, సామాజిక న్యాయం కోసం పాటుపడే వ్యక్తి అంజద్ భాషా అని, ఎవరికి ఏ ఆపద వచ్చినా నేనున్నానని ఆదుకునే గొప్ప మనసున్న నాయకుడని ప్రశంసించారు. రాష్ట్రంలో ఎన్నికలు ఎప్పుడు జరిగినా వైసిపి ప్రభుత్వం ఏర్పడుతుందని, జగనన్న సైన్యంలో అంజద్ భాషా మరల ఉపముఖ్యమంత్రిగా మంచి పోర్టుఫోలియోతో క్యాబినెట్లో ఉంటారని ఆశాభావం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో వైసిపి నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# కార్మికుల సంక్షేమమే కూటమి ప్రభుత్వ లక్ష్యం

### బొమ్మనబోయిన వెంకటేశ్వర్లు



**సి.ఎస్.పురం, పెన్ పవర్ ఆగస్టు 12**

కార్మికుల సంక్షేమం, భద్రత,ఉపాధి, బీమా సౌకర్యాల కల్పనే కూటమి ప్రభుత్వ ప్రధాన లక్ష్యమని రాష్ట్ర కనీస వేతనాల సలహా మండలి సభ్యులు డాక్టర్ బొమ్మనబోయిన వెంకటేశ్వర్లు అన్నారు. బుధవారం రాష్ట్ర కనీస వేతనాల సలహా మండలి చైర్మన్ శ్రీనివాసరెడ్డి అధ్యక్షతన నిర్వహించిన రాష్ట్ర మినిమం వేజెస్ బోర్డు సమావేశానికి రాష్ట్ర కార్మిక శాఖ మంత్రి వాసంశెట్టి సుభాష్ తో కలిసి ఆయన హాజరయ్యారు.ఈ సందర్భంగా బొమ్మనబోయిన వెంకటేశ్వర్లు మాట్లాడుతూ రాష్ట్రంలో కార్మికులకు కనీస వేతనాలు అందేలా, వారి హక్కులు అమలు జరిగేలా ప్రభుత్వం చర్యలు తీసుకుంటోందన్నారు. ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు కార్మికులకు ప్రత్యేక ప్రాధాన్యత ఇస్తున్నారని తెలిపారు. చంద్రబాబునాయుడు నాయకత్వంలో కార్మిక వర్గానికి న్యాయం జరుగుతుందనే నమ్మకం వారిలో స్పష్టంగా కనిపిస్తోందన్నారు. రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు వంటి అనుభవజ్ఞుడైన నాయకుడు దేశ రాజకీయాల్లో కీలకపాత్ర పోషిస్తుండడం కార్మికులకు ఎంతో భరోసానిస్తుందన్నారు గతంలో 2014 నుండి 2019 వరకు తెలుగుదేశం ప్రభుత్వం అధికారంలో ఉన్న సమయంలో కార్మికుల సంక్షేమానికి అనేక కార్యక్రమాలు అమలు చేసినట్లు తెలిపారు. 2019-2024 మధ్య గత వైసిపి ప్రభుత్వం కార్మికుల కోసం ఏర్పాటు చేసిన మినిమం వేజెస్ బోర్డు కమిటీని రద్దు చేసిందని ఆరోపించారు. దీంతో కార్మికుల సమస్యలు పరిష్కారానికి నోచుకోలేదన్నారు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు కార్మికుల సమస్యలను దేశ ప్రధాని నరేంద్ర మోదీ దృష్టికి తీసుకెళ్లి మినిమం వేజెస్ బోర్డు కమిటీ ఏర్పాటు చేసి రాష్ట్రంలో వివిధ రంగాల కార్మికుల సమస్యలను అధ్యయనం చేసి వారికి న్యాయం జరిగేలా చర్యలు తీసుకున్నారన్నారు కార్మికుల కుటుంబాల్లో ఆర్థిక భరోసా కల్పించడంతో పాటు పూర్వ వైభవం తీసుకువచ్చే విధంగా ప్రభుత్వం చర్యలు చేపట్టనున్నట్లు తెలిపారు.

# ప్రజలకు సకాలంలో సేవలందించాలి

### డిఎల్డిఓ కె శ్రీనివాసరెడ్డి



**సి ఎస్ పురం, పెన్ పవర్ ఆగస్టు 12**

స్వర్ణ గ్రామ కార్యాలయ సిబ్బంది సమయపాలన పాటిస్తూ ప్రజలకు సకాలంలో సేవలందించాలని కనిగిరి డివిజనల్ డెవలప్మెంట్ అధికారి కె. శ్రీనివాసరెడ్డి సూచించారు. బుధవారం మండలంలోని అరివేముల స్వర్ణ గ్రామ కార్యాలయాన్ని ఆయన ఆకస్మికంగా తనిఖీ చేసి కార్యాలయంలోని పలు రికార్డులను పరిశీలించి సిబ్బంది పనితీరుపై సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా వాట్సాప్ గవర్నెన్స్, యూఎఫ్ఎస్ మిస్సింగ్ డేటా, పెండింగ్ లో ఉన్న సర్వేల వివరాలను పరిశీలించారు. కార్యాలయానికి వివిధ పనుల నిమిత్తం వచ్చే ప్రజలను సిబ్బంది ఆప్యాయంగా పలకరిస్తూ సేవాభావంతో విధులు నిర్వహించాలని సూచించారు. ఐవీఆర్ఎస్ కాల్స్ పై ప్రజలకు అవగాహన కల్పించి వంద శాతం సానుకూల ప్రజాభిప్రాయం వచ్చేలా పనిచేయాలని ఆదేశించారు.తల్లికి వందనం పథకంలో అర్హులైన ప్రతి ఒక్కరికీ ప్రయోజనం కలిగేలా చర్యలు తీసుకోవాలని, అర్హత ఉన్నప్పటికీ అనర్హులుగా నమోదైన లబ్ధిదారులు గ్రీవెన్స్ ద్వారా అర్హత పొందేలా చూడాలని సూచించారు. పెండింగ్ లో ఉన్న ఈ-కేవైసీ ప్రక్రియను పూర్తి చేయాలని, పంచాయతీరాజ్ శాఖ 45 రోజుల యాక్షన్ ప్లాన్ ను పక్కాగా అమలు చేయాలని ఆదేశించారు.ఇంటి పన్ను వసూళ్లు తక్కువగా ఉన్నందున ప్రత్యేక దృష్టి సారించి త్వరితగతిన వసూలు చేయాలని, పెండింగ్ లో ఉన్న హరిత రాయబారుల గౌరవ వేతనాలను చెల్లించాలని సూచించారు. స్వర్ణ గ్రామ సిబ్బంది రిజిస్టర్లను తప్పనిసరిగా నిర్వహించాలని, పంచాయతీ అభివృద్ధి అధికారి జనన, మరణ రిజిస్టర్లతో పాటు పంచాయతీకి సంబంధించిన అన్ని రికార్డులను క్రమబద్ధంగా నిర్వహించాలని తెలిపారు ఈ కార్యక్రమంలో డిప్యూటీ ఎంపీడీవో బ్రహ్మానందరెడ్డి, స్వర్ణ గ్రామ సిబ్బంది, స్వర్ణ గ్రామ సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

# యువత భాగస్వామ్యం తోనే హెచ్ ఐ వి/ ఎయిడ్స్ నిర్మూలన సాధ్యం

### - జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ కె వెంకటేశ్వర్లు



**కలెక్టరేట్ పెన్ పవర్, ఒంగోలు ఆగస్టు 12**

హెచ్ఐవి ఎయిడ్స్ ను సమాజంలో పూర్తిస్థాయిలో నిర్మూలించాలంటే క్షేత్రస్థాయి వరకు అవగాహన కార్యక్రమాలు ఏర్పాటు చేయడంలో యువత కీలక భాగస్వామ్యం కావాల్సిన ఆవశ్యకత ఉందని ప్రకాశం జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ కె. వెంకటేశ్వర పేర్కొన్నారు. ఆగస్టు 12 అంతర్జాతీయ యువజన దినోత్సవం పురస్కరించుకుని ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ఎయిడ్స్ నియంత్రణ సంస్థ, ప్రకాశం జిల్లా వైద్య ఆరోగ్యశాఖ ప్రకాశం జిల్లా దిశ, వివిధ స్వచ్ఛంద సంస్థ ఆధ్వర్యంలో బుధవారం పాత రిమ్స్ హాస్పటల్ నుండి అవగాహన ర్యాలీని జిల్లా వైద్యాధికారి డాక్టర్ కే వెంకటేశ్వరవు రావు ప్రారంభించారు. జాతీయ ఎయిడ్స్ నియంత్రణ సంస్థ ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ప్రభుత్వం, ఆంధ్రప్రదేశ్ ఎయిడ్స్ నియంత్రణ సంస్థ హెచ్ఐవి ఎయిడ్స్ నిర్మలన కొరకు, హెచ్ఐవి ఎయిడ్స్ బాధితులకు మెరుగైన వైద్య సేవలు అందించడం కొరకు, ఆగస్టు 12 నుండి అక్టోబర్ 12 వరకు 60 రోజులు పాటు క్షేత్రస్థాయిలో గ్రామ గ్రామానికి సమాజంలో ప్రతి ఒక్కరికి నిర్మూలన కొరకు ఇంటెన్స్ ఫైడ్ ఐఇసి స్వచ్ఛంద సంస్థలు ప్రభుత్వ సంస్థలు సమన్వయంతో అవగాహన కార్యక్రమాలను నిర్దేశించడం జరిగినదని తెలిపారు. ప్రతి ఒక్కరు అవగాహన కార్యక్రమంలో భాగస్వాములు అయి హెచ్ఐవి ఎయిడ్స్ లేని సమాజం రూపుదిద్దుటకు అందరు కృషి చేయాలని కోరారు. ప్రకాశం జిల్లా లెప్రసీ,టి బి, ఎయిడ్స్ నియంత్రణ అధికారి డాక్టర్ జి. బాలాజీ మాట్లాడుతూ హై రిస్క్ హాట్ స్పాట్ ఏరియాలో సిబిఎస్ క్యాంపులు పెట్టి కొత్తగా హెచ్ఐవి ఎయిడ్స్ వ్యాధి సంక్రమించిన వారిని గుర్తించి వారి విషయాలు గోప్యం గా ఉంచాలని సూచించారు. వారికి ప్రభుత్వం ద్వారా అందుతున్న ఏ. ఆర్ టి సెంటర్ కు అనుసంధానం చేసి వారికి మందులు వాడుకునే విధంగా ఏర్పాటు చేయటం వారికి వైరల్ లోడ్ తగ్గకుండా చూసుకోవటం తద్వారా వారిని ప్రాణాపాయం నుంచి కాపాడటం జరుగుతుందని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో హెల్ప్ స్వచ్ఛంద సంస్థ ప్రాజెక్ట్ డైరెక్టర్ బి. వి సాగర్ గ్రో స్వచ్ఛంద సంస్థ ప్రాజెక్ట్ డైరెక్టర్ బి. ఎస్. డి ప్రసాద్ బాబు పాజిటివ్ పి. పి.ఎన్ ప్రాజెక్ట్ డైరెక్టర్ సి. ఎస్ ఓ పి సాయి హెల్ప్ స్వచ్ఛంద సంస్థ, గ్రో, సినార్డ్ ప్రోగ్రామ్ మేనేజర్లు బి. దుర్గా సురేంద్ర ఎస్ కె. పీర్ భాష, వెంకటేశ్వరరావు, లింకు వర్కర్ స్కీమ్ జిల్లా ప్రోగ్రామ్ మేనేజర్ గాలి స్వరూప్ కుమార్, కమ్యూనిటీ సపోర్ట్ సెంటర్ ప్రోగ్రాం కోఆర్డినేటర్ సుజాత, స్వచ్ఛంద సంస్థ ప్రతినిధులు వైద్య ఆరోగ్య సిబ్బంది పాల్గొన్నారు.

# శక్తి యాప్‌పై మహిళలకు అవగాహన పాత గాజువాకలో ప్రత్యేక కార్యక్రమం



**విశాఖపట్నం, పెన్ పవర్ ఆగస్టు 12**

మహిళల భద్రతే లక్ష్యంగా నగర పోలీసు కమిషనర్ శంకబ్రత బాగ్చీ ఆదేశాల మేరకు, సౌత్ సబ్ డివిజన్ ఏసీపీ శ్రీనివాసరావు ఆధ్వర్యంలో పాత గాజువాక బస్‌స్టాప్ సమీపంలో 'శక్తి యాప్' అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఏఎస్పై వినయ్ పాల్గొని, అత్యవసర సమయాల్లో మహిళలు మరియు యువతులు ఈ యాప్ ద్వారా పోలీసులను ఎలా సంప్రదించాలో ప్రత్యక్షంగా వివరించారు. యాప్‌ని ఉపయోగించే విధానం, ఆపదలో ఉన్నప్పుడు వేగంగా సమాచారం పోలీసులకు చేరే తీరును ప్రజలకు తెలియజేశారు. ప్రస్తుత కాలంలో మహిళలు సాంకేతిక పరిజ్ఞానాన్ని వినియోగించుకుంటూ తమ భద్రత పట్ల ఎల్లప్పుడూ అప్రమత్తంగా ఉండాలని ఆయన పిలుపునిచ్చారు. ప్రతీ ఒక్క మహిళా తమ స్మార్ట్‌ఫోన్లలో శక్తి యాప్‌ను డౌన్‌లోడ్ చేసుకోవాలని కోరారు. ?ఈ అవగాహన కార్యక్రమంలో హేమసుందర్, స్పందన, కొండలరావులతో పాటు పెద్ద సంఖ్యలో స్థానిక ప్రజలు పాల్గొన్నారు.

# గుర్రంకొండ మండలం లో పర్యటించిన శాస్త్రవేత్తలు



**చిత్తూరు జిల్లా, పెన్ పవర్ ఆగస్టు 12**

అమ్మమయ్య జిల్లా గుర్రంకొండ మండలం సంగసముద్రం గ్రామములో గుంటూరు ఆచార్య ఎన్ గి రంగా వ్యవసాయ విశ్వవిద్యాలయం వి సి డా :పాలమడుగు సత్యనారాయణ పర్యటించారు. ఎల్నినో తీవ్రమౌతున్న నేపథ్యం లో వ్యవసాయ పరిస్థితులను గ్రామము నందు పశు గ్రాస పంటలను టమోటా పంటలను పరిశీలించారు. రైతులతో మాట్లాడు ఇకపై వర్షాలు కురిసినా ఆరుతడి పంటలైన కంది, అలసంద, అనుములు, ఉలవ, మినుము, జొన్న, సజ్జ, ఆముదం పంటలను మాత్రమే సాగు చేయాలని రైతులకు సూచించారు. ఎల్నినో ప్రభావం ప్రభుత్వం వారికి తెలుపుతామన్నారు. ఈకార్యక్రమం లో మండల టిడిపి అధ్యక్షులు నాయని జగదీష్ కుమార్, సంగసముద్రం శేఖర్, యల్లంపల్లి మాజీ ఉప సర్పంచ్ కె. రెడ్డెప్ప రెడ్డి, మురళి, చలమా రెడ్డి, ఏ యం సి డైరెక్టర్ బయ్యారెడ్డి తదితరులు పాల్గొని అధికారులు కె వి కె సీనియర్ సైంటిస్ట్ మంజుల, ఇతర కె వి కె సైంటిస్టులు, ఆచార్య ఎన్ గి రంగా విశ్వవిద్యాలయం ప్రొఫెసర్లు, వాల్మీకి పురం ఏ డి ఏ నాగప్రసాద్, వ్యవసాయ అధికారి టి. రత్నమ్మ, రాజేష్, అమృత కుమార్, మల్లేశ్వరి, రాజు లకు తమ సహకారం అందించారు.

# గల్లీ నుంచి ఢిల్లీ వరకు సిపిఐ పోరుబాట

### కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల తీరుపై సిపిఐ కన్నెర్ర



**నాగర్‌కర్నూల్, పెన్ పవర్ ఆగస్టు 12**

గల్లీ నుంచి ఢిల్లీ వరకు ప్రజా సమస్యలపై పోరాటం చేస్తామని సిపిఐ కంట్రోల్ కమిషన్ సభ్యులు హెచ్. ఆనంద్ అన్నారు. భారత కమ్యూనిస్టు పార్టీ జాతీయ సమితి పిలుపులో భాగంగా ఆగస్టు 6 నుంచి 14 వరకు జరుగుతున్న పాదయాత్ర, ప్రచార యాత్రల 7వ రోజు కార్యక్రమం నాగర్ కర్నూల్ మండలంలో కొనసాగింది. దేశి ఇటిక్యాల, పెద్దముదునూరు, చందుపట్ల, గన్యాగుల, నర్సాయిపల్లి గ్రామాల్లో యాత్ర నిర్వహించారు. పెద్దముదునూరు గ్రామంలో సిపిఐ కంట్రోల్ కమిషన్ సభ్యులు హెచ్. ఆనంద్, సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు నరసింహా సంయుక్తంగా మాట్లాడారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ఎన్నికల ముందు ఇచ్చిన హామీలను అమలు చేయాలని డిమాండ్ చేశారు. ప్రజా వ్యతిరేక విధానాలను వ్యతిరేకిస్తూ పల్లె పల్లె తిరిగి ప్రజా సమస్యలు తెలుసుకుంటున్నామని తెలిపారు. నిత్యావసర ధరలు తగ్గించాలని, పెట్రోల్, డీజిల్, వంటగ్యాస్, వంటనూనె ధరలు రోజురోజుకు పెంచుతున్న కేంద్ర ప్రభుత్వ పాలన అంతం కావాలని పిలుపునిచ్చారు. దేశవ్యాప్తంగా మార్పు రావాల్సిన అవసరం ఉందని, ఇందులో భాగంగానే సెప్టెంబర్ 1న ఢిల్లీ ఛలో కార్యక్రమానికి పెద్ద ఎత్తున తరలి రావాలని కోరారు. ఈ కార్యక్రమంలో సిపిఐ జిల్లా కౌన్సిల్ సభ్యులు మారేడు శివశంకర్, డిహెచ్‌పిఎస్ రాష్ట్ర కౌన్సిల్ సభ్యులు వంకేశ్వరం శ్రీనివాసులు, సిపిఐ నాగర్ కర్నూల్ మండల నాయకులు కొత్త రామస్వామి, కోట్ర ఆంజనేయులు, ప్రజానాట్యమండలి జిల్లా అధ్యక్షులు తన్నీరు మల్లయ్య, ఏఐటీయూసీ జిల్లా సహాయ కార్యదర్శి మాడుగుల నరసింహ, కాజమైనదిన్, రామేశ్వరమ్మ, దేవమ్మ, లక్ష్మమ్మ తదితరులు పాల్గొన్నారు.

